




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :67 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 12 నవంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :67 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 12 NOVEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur






# రూ. 2.94 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్

## బడ్జెట్ లో కేటాయింపులు ఇలా..

- ఆరోగ్య రంగం రూ.18,421 కోట్లు
- గ్రామీణాభివృద్ధి రూ.16,739 కోట్లు
- జల వనరులు రూ.16,705 కోట్లు
- పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి రూ.11,490 కోట్లు
- రోడ్లు, భవనాలు రూ.9,554 కోట్లు
- పోలీసు శాఖ రూ.8,495 కోట్లు
- ఇంధన రంగం రూ.8,207 కోట్లు
- గృహ నిర్మాణం రూ.4,012 కోట్లు
- పరిశ్రమలు, వాణిజ్యం రూ.3,127 కోట్లు
- ఉన్నత విద్య రూ.2,326 కోట్లు
- యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ రూ.322 కోట్లు
- పాఠశాల విద్య - రూ.29,909 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలు - రూ.11,855 కోట్లు
- ఎస్సీ సంక్షేమం - రూ.18,497 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,557 కోట్లు
- బీసీ సంక్షేమం - రూ.39,007కోట్లు
- మైనార్టీల సంక్షేమం - రూ.4,376 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం - రూ.4,285 కోట్లు
- మానవ వనరుల అభివృద్ధి - రూ.1,215 కోట్లు
- పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతిక శాఖ - రూ.687 కోట్లు

వివరాలు 2లో..

అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ను కాపాడడంతో పాటు, సంక్షేమం, అభివృద్ధి సమ్మేళనంతో వార్షిక బడ్జెట్ కు రూపకల్పన చేశామని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టి మంత్రి మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వం పరిమితికి మించి అప్పులు చేసిందని, రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని ఆరోపించారు. రాబోయే పాతికేళ్ల ఆదాయాన్ని తగ్గించిందని చెప్పారు. గత ప్రభుత్వం అనుసరించిన లోపభూయిష్టమైన విధానాల కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సమ్మేళనంగా 2024%-%25 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు.

- 2024 - 25 బడ్జెట్ కు ఆమోదం తెలిపిన మంత్రివర్గం
- రాష్ట్రాన్ని కాపాడే బడ్జెట్ ఇది.. బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల కేశవ్
- ఏపీని అప్పుల ఊబిలోకి నెట్టిందంటూ గత ప్రభుత్వంపై విమర్శలు
- రూ.2.94 లక్షల కోట్లతో బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి
- ఆరోగ్యం, అభివృద్ధి, సంక్షేమం కేంద్రంగా కేటాయింపులు

వార్షిక బడ్జెట్ రూ. 2,94,427.25 కోట్లు

రెవెన్యూ వ్యయం అంచనా రూ. 2,35,916.99 కోట్లు

మూలధన వ్యయం అంచనా రూ. 32,712.84 కోట్లు

రెవెన్యూ లోటు రూ. 34,743.38 కోట్లు

ద్రవ్య లోటు రూ. 68,742.65 కోట్లు



## ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవు

- నిన్న నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు
- నిన్న బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం
- సభకు గైర్హాజరైన జగన్
- ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభకు రావాలన్న చంద్రబాబు




పెన్ పవర్ డెస్క్: ఏపీలోని కూటమి ప్రభుత్వం నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టింది. నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు షురూ అయ్యాయి. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత, సభలో కొన్ని సాధారణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అసెంబ్లీ, శాసనమండలి ఎల్లుండికి వాయిదాపడ్డాయి. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు స్పందించారు.

వివరాలు 2లో..

## వర్రా రవీంద్రారెడ్డిని మార్కాపురం సమీపంలో అదుపులోకి తీసుకున్నాం

- కూటమి నేతలపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు
- పరారైన వర్రా రవీంద్రారెడ్డి
- ప్రత్యేక బృందాలతో గాలించిన పోలీసులు
- ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్న వైనం
- మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:పరారీలో ఉన్న వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డిని పోలీ సులు ఎట్టకేలకు పట్టుకున్న సంగతి తెలిసిందే. దీనిపై కర్నూలు రేంజి డీఐజీ, కడప ఎస్పీ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. వర్రా రవీంద్రారెడ్డితో పాటు సుబ్బారెడ్డి, ఉదయ్ అనే

## నేడు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం



- వాయిదా పడిన ఏపీ అసెంబ్లీ, మండలి
- నేడు మధ్యాహ్నం టీడీపీ-జనసేన-బీజేపీ శాసనసభాపక్ష భేటీ
- వచ్చే శనివారం కూడా సభ నిర్వహిస్తామన్న అయ్యన్నపాత్రుడు

పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీ, శాసనమండలి ఎల్లుండికి వాయిదా పడ్డాయి. (నవం బరు 12) ఉదయం ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు.

వివరాలు 2లో..

## 43 వేల కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టిన అచ్చెన్నాయుడు

- గుర్రం జాషువా కవితతో ప్రసంగం ప్రారంభించిన మంత్రి
- రైతుకు పాదాభివందనం చేస్తున్నానాన్న అచ్చెన్నాయుడు
- రైతే రాజు కావాలని సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని వెల్లడి



"వాని రెక్కల కష్టంబు లేని నాడు
సస్య రమ పండి పులకింప సంశయించు
వాడు చెమటోడ్చి ప్రపంచమునకు
భోజనము పెట్టువానికి భుక్తి లేదు.."
అన్న కవితను మంత్రి చదివి వినిపించారు.

పెన్ పవర్ డెస్క్:'ఆరుగాలం ఇంటిల్లిపాది శ్రమించి ఈ ప్రపంచానికి అన్నం పెడుతున్న రైతన్నకు మనసావాచా కర్మణా శిరస్సు వంచి పాదాభివందనం తెలియజేసుకుంటున్నా' అంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

అసెంబ్లీలో పేర్కొన్నారు. రూ.43,402 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టి మంత్రి మాట్లాడారు. ముందుగా రైతులపై ప్రముఖ కవి గుర్రం జాషువా రాసిన.. రైతులకు ఈ పరిస్థితి మారాలని, రైతే రాజు కావాలని నిరంతరం ఆలోచించే, అందుకోసం నిరంతరం ప్రయత్నించే వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అచ్చెన్నాయుడు చెప్పారు. అయితే, గత ప్రభుత్వం మాత్రం రాష్ట్రానికి వెన్నెముక వంటి వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్ర జనాభాలో 62 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలపైనే ఆధారపడిందని చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి, రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ బడ్జెట్ లో పకృతి వ్యవసాయానికి, సాంకేతికతకు ప్రాధాన్యం కల్పించామని చెప్పారు. రిమోట్ సెన్సింగ్

వివరాలు 2లో..

## భారత 51వ చీఫ్ జస్టిస్ గా సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం



- జస్టిస్ ఖన్నాతో ప్రమాణస్వీకారం చేయించిన ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము
- రాష్ట్రపతి భవన్ లో కార్యక్రమం.. ప్రధాని, మాజీ సీజేఐ సహా ప్రముఖుల హాజరు
- 2025 మే 13 వరకు సీజేఐగా బాధ్యతలు నిర్వహించనున్న జస్టిస్ ఖన్నా

వివరాలు 2లో..

## అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం లేకపోతే రాజీనామా చేయండి


- నిన్న నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- గైర్హాజరైన జగన్
- ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వెళతాననడం అర్థరహితమన్న షర్మిల
- పిచ్చితనాన్ని పక్కనబెట్టి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని హితవు

పెన్ పవర్ డెస్క్:నిన్న నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ సభకు గైర్హాజరయ్యారు. దీనిపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ తీరు చూస్తుంటే అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్టుందని

వివరాలు 2లో..




## మణిపూర్‌లో భీకర ఎన్‌కౌంటర్.. 11 మంది కుకీ తిరుగుబాటుదారుల హతం



పెన్ పవర్ డెస్క్:మణిపూర్‌లో సోమవారం (నవంబర్ 11, 2024) భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు, కుకీ తిరుగుబా టుదారులుగా అనుమానిస్తున్న వ్యక్తులకు మధ్య జరిగిన కాల్పుల్లో 11 మంది తిరుగుబాటుదారులు మృతి చెందారు. మణిపూర్‌లోని జిరిబామ్ జిల్లాలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# సౌత్ లో యూత్ పాలిటిక్స్....

దక్షిణాది రాజకీయాలు దేశంలోనే ప్రత్యేకం. ఎందుకంటే జాతీయ పార్టీలకు ఇక్కడ ప్రాధాన్యం ఉండదు. అన్ని చోట్లా ప్రాంతీయ పార్టీలే కీలకంగా వ్యవహరిస్తూ ఉంటాయి. ఈ ప్రాంతీయ పార్టీల నాయకత్వం సహజంగానే కుటుంబాల చేతుల్లో ఉంటుంది. ఒకరి తర్వాత ఒకరు ఆ కుటుంబం నుంచే వారసులుగా వస్తూంటారు. ఈ సారి దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారసులు ఉదయించడం కాస్త ఎక్కువగా ఉండనుంది. సీనియర్ నేతలంతా రిటైర్మెంట్ వయసు దగ్గర పడటంతో వారసుల్ని యువనేతల్ని ప్రోత్సహించబోతున్నారు. తెలంగాణలో రాజకీయాలు ఇప్పటికే స్పష్టమైన మార్పులు వస్తున్నాయి. రాజకీయాల్లో సూపర్ సీనియర్ అయిన కేసీఆర్ ఇక తెర వెనుకనే ప్రధాన పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయి. మరో నాలుగేళ్ల తర్వాత వచ్చే జమిలీ ఎన్నికల నాటికి ఆయన నేరుగా ఫీల్డ్ లోకి వచ్చే అవకాశాలు తక్కువగానే ఉండవచ్చు. మొత్తం బాధ్యత కేటీఆర్, కవితలకే అప్పగించవచ్చు. అందుకే ఇప్పటికే వారికి పూర్తి స్థాయిలో ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు అవకాశం ఇస్తున్నారు. తను సలహాలకే పరిమితమవుతున్నారు. ముందు ముంద కొన్ని సార్లు ప్రజల ముందుకు వచ్చినా కీలక పాత్ర కేటీఆర్‌దే అవుతుంది. కాంగ్రెస్ పార్టీలోనూ రేవంత్ హవా కొనసాగనుంది. బీజేపీలో బండి సంజయ్ వంటి వారే కీలక పాత్ర పోషిస్తారు. అంటే సంప్రదాయ సీనియర్ నేతలు తెర వెనక్కి వెళ్లిపోయినట్లే.ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు నాలుగు దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్నారు. అప్పట్నుంచి ఆయనకు పోటీగా చాలా మంది వచ్చారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలా ప్రత్యర్థులు వస్తూనే ఉన్నారు. మరో వైపు చంద్రబాబు మాత్రమే ఉంటున్నారు. తాను మొదటి సారి సీఎం అయినప్పుడు జగన్ నిక్కర్లేసుకుని ఆడుకుంటూ ఉంటారని చంద్రబాబు సెటైర్లు వేస్తూంటారు. చంద్రబాబు రాజకీయాల్లో మాస్టర్. కాలానికి తగ్గట్లుగా యువతతో పోటీ పడుతూ ఆయన ఎప్పటికప్పుడు బౌన్స్ బ్యాక్ అవుతూనే ఉన్నారు. కానీ ఆయన వచ్చే ఎన్నికల నాటికి ఎంత యాక్టివ్ గా ఉంటారో చెప్పడం కష్టం. ఆయన వయసు అప్పటికి ఎనభై దరిదాపుల్లోకి చేరుతుంది. ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉన్నా.. ఇప్పటిలా ఆయన నేరుగా క్షేత్ర స్థాయి రాజకీయాలు చేయలేకపోవచ్చు. ఆ బాధ్యతను నారా లోకేష్ తసుకుంటున్నారు. ఇక వైఎస్ వారసుడిగా తెరపైకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి .. ఇప్పటికే ఓ సారి సీఎంగా చేశారు. ముప్పై ఏళ్లు నిరాటంకంగా సీఎంగా ఉండాలని ఆయన అనుకన్నారు కానీ .. మొదటికే మోసం వచ్చింది. పవన్ కల్యాణ్ కూడా ఇప్పుడు రేసులో ఉన్నారు. కూటమిలో ఉన్నారు కాబట్టి ఆయన సీఎం పదవిపై ఏమీ చెప్పకపోవచ్చు కానీ రాజకీయాల్లో ఎవరి లక్ష్యమైన ఉన్నతమైన పదవే. అందుకే.. వచ్చే ఎన్నిల నాటికి చంద్రబాబు..తెర వెనుక కీలక పాత్ర పోషిస్తే..తెర ముందు మాత్రం లోకేష్, జగన్, పవన్ లే పోటీ పడనున్నారు. అంటే ఏపీలోనూ యూత్ రాజకీయం నడుస్తుందన్నమాట. తమిళనాడులో వారసత్వ రాజకీయాలకు చాలా ప్రత్యేకత ఉంది. జయలలితకు వారసులు లేకపోడవంతో అన్నాడీఎంకేకు యువనేతల కొరత వచ్చింది. కానీ కరుణానిధి వారసుడిగా స్టాలిన్ తెరపైకి వచ్చారు. ఇప్పుడు స్టాలిన్ వారసుడిగా ఉదయనిధి కూడా వచ్చేశారు. సినీ నిర్మాతగా, హీరోగా తమిళ సినీ పరిశ్రమలో మంచి పేరు తెచ్చుకున్న ఉదయనిధి తాత, తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని భవిష్యత్ డీఎంకే యువనేతగా ఎదుగుతున్నారు. మొదట డీఎంకే యువత విభాగానికి నాయకత్వం వహించారు. గత ఎన్నికల్లో అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మంత్రి పదవి కూడా వచ్చింది. ఇప్పుడు ఏకంగా డిప్యూటీ సీఎం పోస్టులోకి వెళ్లిపోయారు. తన వారసుడిగా ఉదయనిధిని స్టాలిన్ అనధికారికంగా ఖరారు చేసినట్లే అనుకోవాలి. స్టాలిన్‌కు ఇప్పటికే వయసు 70 దాటిపోయింది. తమిళ రాజకీయాల్లోకి కొత్తగా దళపతి విజయ్ వస్తున్నారు. దళపతి విజయ్ సీనియర్ హీరో. ఆయనకు తమిళనాడు వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఆయన భవిష్యత్ లో కీలక నేతగా ఎదిగే అవకాశం ఉంది. ఎందుకంటే.. తమిళనాట వ్యక్తి ప్రాధాన్య రాజకీయాలు ఎక్కువే. అలాగే ఉదయనిధి స్టాలిన్‌కు రాజకయంగా ఫాలోయింగ్ ఉంది. సినిమాల్లోనూ ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు.కానీ విజయ్ లాగా మాస్ ఇమేజ్ వచ్చే సినిమాలు చేయలేదు. కానీ అనుచరులకు మాత్రం లోటు లేదు . అందుకే తమిళనాడులో వచ్చే రాజకయం అంతా ఈ ఇద్దరి మధ్య హోరాహోరీ పోరుతోనే ఉంటుంది. అంటే తమిళనాడులోనూ యువ రాజకీయమే నడవనుంది. దక్షిణాదిలో ఎంతో మంది సీనియర్లు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు వారిలో చాలా మంది యాక్టివ్ గా ఉన్నట్లే. చంద్రబాబు నాయుడు, కేసీఆర్ , స్టాలిన్ వంటి వారు వచ్చే ఎన్నికల నాటికి క్షేత్ర స్థాయిలో ఇప్పుడున్నంత చురుకుగా పని చేయలేకపోవచ్చు. కానీ యువనేతలు మాత్రం రాజకీయ రంగాన్ని దున్నేయగలరు. వారసులే కాదు.. సొంతంగా రాజకీయాల్లోకి ఎదిగిన వారు కూడా తమదైన ముద్ర వేసే అవకాశం ఉంది.

# రూ.2.94 లక్షల కోట్లతో ఏపీ వార్షిక బడ్జెట్

- మొదటి పేజీ తరువాయి

మంత్రి మాట్లాడుతూ సమాచార విప్లవాన్ని వినియోగించుకోవాలి. శాశ్వత రాజధాని లేకుండా రాష్ట్ర విభజన జరిగింది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణ దిశగా నడిపించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంది. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని పూర్తిగా విస్మరించింది. గత ప్రభుత్వం పోలవరం నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లలేదు. గత ప్రభుత్వం ఉత్పాదక మూలధనాన్ని నిలిపివేసింది. తద్వారా ఉత్పత్తి తగ్గిపోయి అభివృద్ధికి ఆటంకం కలిగిందని అన్నారు.
దీపం పథకానికి రూ.895 కోట్లు కేటాయించాం. దీపం పథకం ద్వారా 5 లక్షల మందికి లబ్ధి కలుగుతుంది. వచ్చే మూడేళ్లలో 18 వేల మంది అధ్యాపకులకు శిక్షణాభివృద్ధి కార్యక్రమం చేపడతాం. పాఠశాల విద్యాశాఖకు రూ.29,909 కోట్లు కేటాయించాం. ఉపాధ్యాయులపై యాప్ భారం తగ్గింపు వుంటుంది. 192 నైపుణ్య కేంద్రాలు, కళాశాలల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

# 43 వేల కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశ పెట్టిన అచ్చెన్నాయుడు

- మొదటి పేజీ తరువాయి

సాంకేతికత ఉపయోగించి భూసార పరీక్షలు చేపట్టనున్నామని మంత్రి వివరించారు. ప్రాథమిక పరపతి సంఘాల ద్వారా రాయితీపై ఎరువుల పంపిణీ చేపట్టామని మంత్రి పేర్కొన్నారు.

**కేటాయింపులు..**

అన్నదాత సుఖీభవ - రూ.4,500 కోట్లు
ప్రకృతి వ్యవసాయం - రూ.422.96 కోట్లు
భూసార పరీక్షలకు - రూ.38.88 కోట్లు
పంటల బీమా - రూ.1,023 కోట్లు
వ్యవసాయ యాంత్రీకరణ - రూ.187.68 కోట్లు
రాయితీ విత్తనాలకు - రూ.240 కోట్లు
ఎరువుల సరఫరా - రూ.40 కోట్లు
పొలం పిలుస్తోంది - రూ.11.31 కోట్లు
డిజిటల్ వ్యవసాయం - రూ.44.77 కోట్లు
వడ్డీ లేని రుణాలకు - రూ.628 కోట్లు
రైతు సేవా కేంద్రాలకు - రూ.26.92 కోట్లు
ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్స్ - రూ.44.03 కోట్లు
విత్తనాల పంపిణీ - రూ.240 కోట్లు
వ్యవసాయ శాఖ - రూ.8,564.37 కోట్లు
ఉద్యాన శాఖ - రూ. 3469.47 కోట్లు
పట్టు పరిశ్రమ - రూ.108.4429 కోట్లు
వ్యవసాయ మార్కెటింగ్ - రూ.314.80 కోట్లు
సహకార శాఖ - రూ.308.26 కోట్లు
ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం - రూ.507.038 కోట్లు
ఉద్యాన విశ్వవిద్యాలయం - రూ.102.227 కోట్లు
శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం - రూ.171.72 కోట్లు
మత్స్య విశ్వవిద్యాలయం - రూ.38 కోట్లు
పశుసంవర్ధక శాఖ - రూ.1,095.71 కోట్లు
మత్స్య రంగం అభివృద్ధి - రూ.521.34 కోట్లు
ఉచిత వ్యవసాయ విద్యుత్ - రూ.7241.30 కోట్లు
ఉపాధి హామీ అనుసంధానం - రూ.5,150కోట్లు
ఎన్టీఆర్ జలసిరి - రూ.50 కోట్లు
నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ - రూ.14,637.03 కోట్లు

# వర్రా రవీంద్రారెడ్డిని మార్కాపురం సమీపంలో అదుపులోకి తీసుకున్నాం

- మొదటి పేజీ తరువాయి

నిందితులను కూడా మీడియా ముందు ప్రవేశపెట్టారు. వీరిద్దరూ కూడా వైసీపీ సోషల్ మీడియాలో పనిచేస్తున్నారని డీఐజీ తెలిపారు. వర్రా రవీంద్రారెడ్డిని నిన్న మార్కాపురం సమీపంలో అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. వర్రా రవీంద్రారెడ్డి గతంలో భారతి సిమెంట్ కంపెనీలో పనిచేశాడని చెప్పారు. కాగా, డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులను వైసీపీకి అనుకూలంగా వినియోగించుకున్నారని వివరించారు. వీరు జడ్జిలకు వ్యతిరేకంగా కూడా పోస్టులు పెట్టారని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. కుటుంబంలోని మహిళలు, పిల్లలపైనా పోస్టులు పెట్టారని తెలిపారు. ఇలాంటి పోస్టులు పెట్టేవారు రాక్షస జాతికి చెందినవారని, నేతల మనోధైర్యాన్ని దెబ్బతీయడమే వీరి లక్ష్యమని డీఐజీ వివరించారు.ఇలాంటి పోస్టులు పెట్టేవారిని ఇప్పటిదాకా 45 మందిని గుర్తించామని చెప్పారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. నేతల ఫొటోలను మార్ఫింగ్ చేసి పోస్టులు పెట్టేవారని తెలిపారు. నిందితులకు 40 యూట్యూబ్ చానళ్లు ఉన్నట్టు గుర్తించామని అన్నారు. వీరు తమ యూట్యూబ్ చానళ్ల ద్వారా కూడా అసభ్యకర వ్యాఖ్యలు చేసేవారని పోలీసులు వివరించారు. నిందితులు వాడిన భాష జుగుప్సాకరంగా ఉందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబాలపై తీవ్రమైన దూషణలు చేశారని వెల్లడించారు. ఇలాంటి వారికి అరబ్ దేశాల్లో అయితే తీవ్రమైన శిక్షలు ఉంటాయని అన్నారు. నిందితులను పట్టుకునేందుకు బృందాలుగా ఏర్పడి గాలించామని చెప్పారు. వీరంతా జగన్ కనెక్ట్స్ అనే వేదిక నుంచి పనిచేస్తున్నారని వెల్లడించారు. ఈ జగన్ కనెక్ట్స్ కు 2022 నుంచి సజ్జల భార్గవరెడ్డి ఇన్చార్జిగా కొనసాగుతున్నారని తెలిపారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలంతా... సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డి, వీరారెడ్డి, సుమ్మారెడ్డి సూచనల ప్రకారం పనిచేస్తుంటారని వివరించారు.

# అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం లేకపోతే రాజీనామా చేయండి

- మొదటి పేజీ తరువాయి

ఘాటుగా విమర్శించారు. జనం మీకు ఓట్లేసి మిమ్మల్ని గెలిపించింది ఎందుకు? అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడానికా? అంటూ మండిపడ్డారు.
"ప్రజలు మీకు ఓట్లేసింది... అసెంబ్లీ మీద అలగడానికో, మైకు ఇస్తేనే సభకు పోతానని మారాం చేయడానికో కాదు! మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించింది... ఇంట్లో కూర్చుని సొంత మైకుల్లో మాట్లాడేందుకు కాదు! మీ స్వయంకృతాపరాధమే మిమ్మల్ని ప్రతిపక్షానికి దూరం చేసింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతాననడం మీ అవివేకానికి, మీ అజ్ఞానానికి నిదర్శనం" అంటూ జగన్ ను దుయ్యబట్టారు.
అసెంబ్లీ అనేది ప్రజాస్వామ్య దేవాలయం అని, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల అధికార పక్షాన్ని నిలదీసేందుకు ప్రజలు ఇచ్చే గొప్ప అవకాశం అని షర్మిల వివరించారు.
"కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు దిక్కు లేదు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు అమలు కావడంలేదు. రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగడంలేదు. శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. ఇసుక మాఫియా రాజ్యమేలుతోంది. బెల్టు షాపుల దందా అరికట్టడంలేదు. ఐదు నెలలు గడుస్తున్నా ఒక్క ఉద్యోగం భర్తీ కాలేదు. ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశాన్ని ప్రజలు వైసీపీకి ఇస్తే , ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం సిగ్గుచేటు. 1994లో కాంగ్రెస్ పార్టీకి కేవలం 26 సీట్లే వచ్చాయి. అయినప్పటికీ విపక్ష హోదా కావాలని మారాం చేయలేదు. ఆ 26 మంది సభ్యులతోనే అసెంబ్లీలో ప్రజాపక్షంగా కాంగ్రెస్ నిలిచింది. అనేక సమస్యలపై నాడు టీడీపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ చుక్కలు చూపించింది.
ఇక కేంద్రంలో... 2014లో 44 సీట్లు... 2019లో 52 సీట్లే వచ్చినా కాంగ్రెస్ ప్రతిపక్ష హోదా అడగలేదు. హోదా లేకపోయినా రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రజల పక్షాన పోరాడారు. మోదీ నియంతృత్వాన్ని ప్రశ్నిస్తూ, దేశ ప్రజల గొంతుకలా కాంగ్రెస్ మారింది. ఇప్పటికైనా మీ పిచ్చితనాన్ని పక్కనబెట్టి అసెంబ్లీకి వెళ్లి, కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, నిర్లక్ష్యాన్ని ఎండగట్టండి. ఒకవేళ అసెంబ్లీకి వెళ్లే దమ్ము, ధైర్యం మీకు లేకపోతే వైసీపీ శాసనసభాపక్షం మొత్త రాజీనామా చేయండి. అప్పుడు ఇంట్లోనే కాదు... ఎక్కడైనా కూర్చుని తీరిగ్గా మాట్లాడుకోండి" అంటూ షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు.

# నేడు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

మధ్యాహ్నం టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. కాగా, అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించారు. నవంబరు 22 వరకు అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఏదో లాంఛనంగా అన్నట్టుగా కాకుండా, సీరియస్ గా జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బడ్జెట్ పై రేపు ఎమ్మెల్యేలందరికీ శిక్షణ తరగతులు ఉంటాయని అయ్యన్నపాత్రుడు తెలిపారు. వచ్చే శనివారం కూడా సభ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. బిల్లులు, చర్చలకు సమయం లభించేలా రెండు పూటలా సభ నిర్వహిస్తామని చెప్పారు. ఎనిమిది బిల్లులు సహా, వివిధ ప్రభుత్వ పాలసీలకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదం లభించనుందని పేర్కొన్నారు.

# మణిపూర్‌లో భీకర ఎన్‌కౌంటర్.. 11 మంది కుకీ తిరుగుబాటుదారుల హతం

- మొదటి పేజీ తరువాయి

ఈ కాల్పుల్లో కొందరు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(CRPF) జవాన్లకు కూడా తీవ్ర గాయాలయ్యాయి.అస్సాం-మణిపూర్ సరిహద్దులో జిరిబమ్ పోలీస్ స్టేషన్ సమీపంలోని సీఆర్‌పీఎఫ్ పోస్ట్ దగ్గర గస్తీ కాస్తున్న భద్రతా బలగాలపై ఈ అనుమానిత కుకీ మిలిటెంట్లు కాల్పులు జరిపినట్లు సమాచారం. రెండు వైపుల నుంచి కాల్పులు జరపడంతో భద్రతా బలగాలు అప్రమత్తమై ఎదురు కాల్పులకు దిగినట్లు తెలిసింది. ఇవాళ తెల్లవారుజామున కూడా మణిపూర్‌లోని తూర్పు ఇంఫాల్ జిల్లాలో కాల్పులు జరిగాయి.సమీపంలోని కొండ పై నుంచి ఓపెన్ ఫైర్ చేయడంతో పొలంలో పనిచేసుకుంటున్న ఒక రైతు గాయపడ్డాడు. ఇలా గడచిన మూడు రోజుల నుంచి రైతులపై కాల్పులు జరపడంతో పొలాల్లో పనులకు వెళ్లాలంటేనే రైతులు భయపడుతున్నారు. తూర్పు ఇంఫాల్ జిల్లాలో తుపాకీ తూటాలే కాదు బాంబుల మోత కూడా మోగుతుండటంతో అక్కడి ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు.

**కుకీలు ఎవరు?**

ఇండియాలోని అనేక కొండ జాతి తెగల్లో కుకీలు ఒకటి. ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, మిజోరం, మేఘాలయ, అస్సాం, త్రిపుర, నాగాలాండ్‌లో నివసిస్తారు. కుకీలు ప్రధానంగా కొండ ప్రాంతాల్లో నివసిస్తుండగా.. మణిపూర్ లోని చురాచంద్‌పూర్ వారికి బలమైన కోట. రాష్ట్ర జనాభాలో 40% ఉన్నారు. వీరిలో మళ్లీ 20 ఉప తెగలున్నాయి. చాలా ఏండ్ల కింద కుకీ తెగకు చెందినవాళ్లు క్రైస్తవ మతంలోకి మారారు. కొండ ప్రాంతాల్లో వీళ్లు ఉండొచ్చు. కానీ, ఆ స్థలాలు అమ్మడానికి లేదు.

# భారత 51వ చీఫ్ జస్టిస్ గా సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం

**పెన్ పవర్ డెస్క్:**భారతదేశ 51 వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ సంజీవ్ ఖన్నాతో ప్రమాణం చేయించారు. 2019 జనవరి నుంచి సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆర్టికల్ 370 సహా పలు కీలక కేసుల్లో తీర్పులిచ్చిన బెంచ్ లలో జస్టిస్ సంజీవ్ ఖన్నా ఉన్నారు. వచ్చే ఏడాది మే 13 వరకు ఆయన సీజేఐగా బాధ్యతలు నిర్వహిస్తారు. కాగా, రాష్ట్రపతి భవన్ లో జరిగిన సీజేఐ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్ర మోదీ, మాజీ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖమంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు.

# ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవు

- మొదటి పేజీ తరువాయి

చీఫ్ విప్ లు, విప్ లను ఖరారు చేస్తామని చెప్పారు. ఇక, అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ అధ్యక్షుడు జగన్ గైర్హాజరు కావడంపైనా చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. ఎవరి కోసమో అసెంబ్లీ సమావేశాలు ఆగవని స్పష్టం చేశారు. సభలో ప్రజా సమస్యలపై చర్చించడం సభ్యుల బాధ్యత అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు తప్పనిసరిగా అసెంబ్లీకి రావాలని, చర్చల్లో పాల్గొనాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై బడ్జెట్ ప్రసంగంలో మంత్రి ఏమన్నారంటే..?

**మహిళా శిశు సంక్షేమానికి 4 వేల కోట్ల నిధుల కేటాయించిన ప్రభుత్వం**

**తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామన్న మంత్రి**

**పేదరికంతో రాష్ట్రంలో ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కావొద్దని వ్యాఖ్య**

**దీపం పథకంతో ఏటా మూడు సిలిండర్లు.. 5 లక్షల మందికి లబ్ధి**

మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి సమాజ పురోగతిని కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను అనుసరించి ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతపై దృష్టి సారించారని మంత్రి పయ్యావల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టిన మంత్రి, వివిధ శాఖల కేటాయింపులపై ప్రసంగించారు. రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు ఈ ఏడాది బడ్జెట్ లో రూ.4,285 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. తల్లికి వందనం పథకానికి నిధులు కేటాయిస్తామని మంత్రి చెప్పారు.పేదరికం కారణంగా రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదనేదే తమ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 1 నుంచి 12వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా త్వరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. అదేవిధంగా, దీపం%-%2 పథకం ద్వారా గృహిణులకు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఈ పథకం కింద ఇప్పటికే 5 లక్షల మంది గృహిణులు లబ్ధి పొందుతున్నారని అసెంబ్లీలో మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# మిగతా జీవుడు మృత్యుంజయుడు

● విశాఖ: కే.జీ.హెచ్ లో ఆశ్చర్యకరమైన ఘటన



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 11 :**కే.జీ.హెచ్ లో విగతజీవిగా జన్మించిన శిశువు లో ఎనిమిది గంటల తర్వాత చలనం,శుక్రవారం రాత్రి 9 గంటలకి ప్రాణం లేకుండా జన్మించిన శిశువు,వైద్యులు రాత్రంతా శ్రమించిన..శిశువు లో కనిపించనీ చలనం,శిశువు మృతిచెందినట్టు ఆసుపత్రి రికార్డ్స్ లో ఎంట్రీ చేసి సిబ్బంది శిశు వుని తండ్రికి అప్పగించారు తండ్రి శిశువునీ చేతుల్లోకి తీసుకొని అంబులెన్స్ లోకి ఎక్కిస్తున్న సమయంలో శిశువులో కదలిక చూసి ఆ తండ్రి ఆనందానికి అవతల్లేవు,వెంటనే ఎన్.ఐ.సి.యు. కి తరలించిగా అప్రమత్తమైన డాక్టర్ల శిశువు కి వైద్యం అందించారు,శిశువు ఆరోగ్యం నిలకడగా ఉన్న ట్టు ప్రకటించిన వైద్యులు, ఈ ఘటన పై శిశువు బంధువులు డాక్టర్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారనిఆరోపిస్తున్నారు,ఈ ఘటన పై కే.జీ హెచ్ డాక్టర్ పి. శివానంద్ వివరణ ఇటువంటి కేసులు చాలా అరుదుగా జరుగుతుంటాయి, శిశువును గైనకాలజిస్ట్ చిన్నపిల్లల డాక్టర్లు పర్యవేక్షణలో చేస్తున్నారు, శిశువు పుట్టే సమయం లో అరుదుగా ఊపిరి బెగబెట్టి ఉండిపోతారు, దీన్ని వైద్య పరిభాషలో ఎఫనిక్ గా పరిగణిస్తామని తెలియజేశారు,ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా




# మౌలానా కృషితోనే నేడు జాతీయ విద్యా దినోత్సవం

● జిల్లా కలెక్టర్ ఎంఎస్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,పెన్ పవర్,నవంబర్ 11:** భారత దేశపు మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్థాపించడానికి ఎంతో కృషి చేసారని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మౌలానా జన్మ దినాన్ని పురష్కరించుకుని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముస్లిం పెద్దలతో కలిసి ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పి0చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయన కృషిని గుర్తించడం ద్వారా ప్రతి ఏడాది వారి జన్మ దినాన్ని జాతీయ విద్యా దినోత్సవం గా నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు.మౌలానా ఆజాద్ గా అందరికి పరిచితులైన అబుల్ కలాం పేరులో మౌలానా అంటే మాస్టర్ అని, ఆజాద్ అంటే ఉచితం అని అర్థం చెప్పిన కలెక్టర్ ఆయన పెన్ పేరును ఆజాద్ అని పెట్టుకున్నారని విశ్లేసించారు.మైనారిటీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎంజే అభిషేక్ గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి కే. పద్మలత ఎపిఎంఐపి పిడి బి.ఎ. రహీం, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ ఆడిటర్ అహమద్ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించండి

**వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యవర్గం వినతి**

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, నవంబర్ 11 :** విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరి పిల్లలకు స్కూల్ ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్కు ఏ.పీ.వర్కింగ్ జర్నలి స్టుల ఫెడరేషన్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. సోమవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేష న్, ఏపీ బ్రాడ్కాస్టి జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియున్ల విశాఖ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను కలిసి స్కూల్ ఫీజు రాయితీ విషయమై వినతి పత్రం సమర్పించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ్లు ఇందుకు సంబంధించిన వివరాలను కలెక్టర్కు తెలియజేశారు. తాజాగా తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాల్లో అక్కడ జర్నలిస్టుల ఫిల్లలకు ఫీజు రాయితీ కల్పించిన విషయాన్ని వివరిస్తూ, అందుకు సంబంధిచిన ఉత్తర్వులను అందజేశారు.2016 నుంచి విశాఖ ఉమ్మడి జిల్లాలో జర్నలిస్టులకు ఫీజు రాయితీ కల్పించిన ఉత్తర్వులను కూడా కలెక్టర్కు సమర్పించారు. దీంతో వాటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విశాఖ జిల్లాలో కూడా జర్నలిస్టుల ఫిల్లలకు స్కూల్ పీజు రాయితీ కల్పించే విషయమై తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గంట్ల శ్రీనుబాబు, పి.నారాయణ్లు మాట్లాడుతూ స్కూల్ ఫీజుతో పాటు, ఇంటర్కు సంబంధించి కూడా గతంలో కొన్ని కళాశాలలు జర్నలిస్టులకు రాయితీ ఇచ్చాయని, కాబట్టి ఆ దిశగా కూడా తమ వంతు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, బ్రాడ్కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం పత్రికల అసోసియేషన్ అధ్యక్షుడు వీఎస్ జగన్మోహన్, కార్యదర్శి కే శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి బీ ప్రసాద్,ఫెడరేషన్ గాజువాక విభాగం అధ్య క్షుడు పితాని సూర్య ప్రసాద్, కార్యనిర్వా హక కార్యదర్శులు బి శిరీష, బాలు, కోశాధికారి జి రాంబాబు, సహాయ కార్యదర్శి జి రాజు,జిల్లా ఉపాధ్యక్షుడు శివప్రసాద్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములకు

# రక్షణ కరువయ్యే ?

**దోచుకు తింటున్న రాజకీయ భూ..దొంగలు..**

**ప్రభుత్వ భూములలో బహుళ అంతస్థుల నిర్మాణాలు**

**రెవెన్యూ అధికారులు "ఆదమరిస్తే" అంతే సంగతులు..**



**అనంతగిరి, పెన్ పవర్, నవంబర్ 11 :** భీంపోలు, గరుగుబిల్లి, గుమ్మకోట, పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను కొంతమంది రాజకీయ ముసుగులో "భూ...దొంగలు" బరితెగిస్తున్నారు. అప్పట్లో కొంతమంది అమాయకులైన గిరిజన రైతుల వద్ద ఉన్నటువంటి జిరాయితి భూములను అమ్మించేసి సొమ్మును దాచుకు దోచుకు తిన్నారు. ప్రస్తుతం ఈ రాజకీయ "ముసుగు దొంగలు" కళ్ళు మాత్రం ప్రభుత్వ భూముల కన్ను పడింది రెవెన్యూ అధికారులు ఆదమరిస్తే మాత్రం ప్రభుత్వ భూములు అంతే సంగతి! అమాయకమైన గిరిజన రైతులను మాయమాటలు చెప్పి మద్యం త్రాగించి వినకపోతే బెదిరింపులకు గురిసేసి వాళ్ల భూములను కాజేస్తున్నారు. ఈ భూ రాజకీయ నాయకులకు ప్రజా సమస్యలపై పోరాడి ప్రజల సమస్యలు తీర్చండి అంటే వీళ్ళ తీరు మాత్రం భూ.. వ్యాపారాలు చుట్టూ తిరిగి ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. స్థానిక విఆర్వో లతో అలాగే కొంతమంది రియల్ ఎస్టేట్ యాజమాన్యంతో ఈ రాజకీయ భూ..దొంగలు చేతులు కలిపి భూ పట్టాలను తారుమారు తయారుచేసి అమ్మకానికి పాల్పడుతున్నారు.

ఈ నాన్ షెడ్యూల్ ప్రాంతమైన పంచాయతీలలో కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యక్తులు చేరి రకరకాల పేర్లతో లేఔట్స్, రిసార్ట్స్ , నిర్మించి వాళ్ళ పక్కన ఉన్నటువంటి ప్రభుత్వ భూములను గెడ్డ పోరంబోకు భూములను కూడ వారి రిసార్ట్స్ , లేఔట్స్ లలో కలుపుకు కాజేస్తున్నారు.రియల్ ఎస్టేట్ యాజమాన్యం ప్రస్తుత కాలంలో ఎంతోమంది అమాయకమైన గిరిజన రైతుల భూములను కబ్జా చేసి ఉన్నారు ప్రభుత్వ భూములను ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు కళ్ళు తెరిచి "నిఘా" పెట్టి ప్రభుత్వ భూములలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలను కాపాడాలని ఆయా పంచాయతీ ప్రజలు అధికారులను కోరుతున్నారు.





పెన్ పవర్

మేము చదువుకుంటాం మాకు ఉపాధ్యాయుని నియమించండి

# అమ్మవారి దారకొండ ఎంపీపీ స్కూలుకు ఉపాధ్యాయుని నియామకం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం అమ్మవారి దారకొండ చెలక వీధిలో ఎట్టకేలకు ఉపాధ్యాయిని నియమించారు.అమ్మవారి దారకొండలో గత కొన్ని రోజులుగా ఉపాధ్యాయుడు లేక విద్యార్థుల విద్యా బోధనకు పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రుల ఆవేదన చెందటంతో పెన్ పవర్ పత్రికలో అక్టోబర్ 28వ తారీఖున మేము చదువుకుంటాం మాకు ఉపాధ్యాయుని నియమించండి అంటూ వార్తను ప్రచురించింది.అలాగే వివిధ పత్రికల్లో వార్తలుగా రావడంతో స్పందించిన విద్యాశాఖ అధికారులు ఎట్టకేలకు అమ్మవారి దారకొండలో ఉపాధ్యాయుని నియమించారు.1998 డీఎస్సీ బ్యాచ్ కి చెందిన బి. సాయిరాంను ఉపాధ్యాయునిగా నియమించింది. ఆయన సోమవారం అమ్మవారి దారకొండ పాఠశాల ఉపాధ్యాయునిగా చేరారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,నవంబర్ 11:** ఈ నెల 14 నుండి మూడు రకాల క్యాన్సర్లకు (ఓరల్, బ్రెస్ట్,సర్వైకల్) స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ప్రకటించారు.సోమవారం కలెక్టర్ చాంబర్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల గోడ పత్రికలను విడుదల చేసిన కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్ సీడీ సీడీ 3.0 హౌస్ టు హౌస్ సర్వే చేసి 18 సంవత్సరాలు దాటినా ప్రతి పౌరునికి ఉచితంగా ఎన్ సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) పరీక్షలు చేయడం జరుగుతుందని, ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. అందులో భాగంగా బిపి, షుగర్, హెచ్ బి పరీక్షలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 30o సంవత్సరాల జనాభా (పురుషులు %ు% మహిళలు) నోటి క్యాన్సర్, 30o సంవత్సరాల జనాభా (మహిళలు మాత్రమే) రొమ్ము %ు% గర్భాశయ క్యాన్సర్ల కోసం పరీక్షలు చేయించుకోవాలని కోరారు.అసాధారణ కేసులను వైద్య అధికారులు పరీక్షించి మరియు అనుమానితులను మంగళవారాలు మరియు శుక్రవారాల్లో ఫాస్ట్ ట్రాక్ ఛానెల్తో ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్, కేజీహెచ్ కి సూచిస్తారని వివరించారు. ప్రతి ఒక్కరూ కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడంతో కాన్సర్ మహమ్మరిని ముందుగా గుర్తించి కాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యంను కాపాడుకోవాలసినిదిగా కోరారు. ఈ కార్యక్రమ0లో జేసి డాక్టర్.ఎంజే అభిషేక్ గౌడ్, డిఎంహెచ్ఓ డాక్టర్ జమాల్ భాష, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో వ్యక్తికి గాయాలు



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్: 11** జీడి మామిడి తోటను పరిశీలించడానికి వెళ్లిన ఓ రైతుపై తేనెటీగలు దాడి చేసి, తీవ్రంగా గాయపరిచిన అరుదైన సంఘటన ఇది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన కారుకొండ తాతారావు (72) సోమవారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో గ్రామానికి దగ్గరలోని తను సాగు చేస్తున్న జీడి మామిడి తోటకు వెళ్లి పరిశీలిస్తుండగా అకస్మాత్తుగా తేనెటీగల తుట్టే కదిలి తేనెటీగలు దాడి చేయడంతో రైతు తాతారావు తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలోనికి చేరుకోవడంతో కుటుంబీకులు వెంటనే రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా, సుమారు 70కి పైగా ఈగలు కుట్టినట్టు వైద్య సిబ్బంది గుర్తించి, ప్రధమచికిత్స అందించారు. అటుపై మరింత ఉన్నత చికిత్స కోసం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ప్రస్తుతం బాధితుడు తాతారావు పరిస్థితి నిలకడగా ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నూతన తాసిల్దార్ తో వైసిపి ప్రజాప్రతినిధుల భేటీ ....!



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్: 11** :మండల తహసిల్దార్ గా నూతనంగా నియమితులైన ప్రసాదును సోమవారం మండల వైసిపి ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా, మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీపీ బడుగు రమేష్ బాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, ఎంపీటీసీలు మల్లేశ్వరి, సర్పంచులు దడాల రమేష్, రేగటి ముసిలినాయుడు, పొట్టిక శ్రీను, నత్తూరు సోమన్న దొర, వైసీపీ నేత కోడా రాజు, వార్డు సభ్యుడు గురుమూర్తి తదితరులు తాసిల్దార్ ను కలిసి, అభినందించి అటుపై మండలంలోని సామాజిక, భౌగోళిక పరిస్థితులపై చర్చించారు. ప్రజల సేవకు, ప్రభుత్వ నుంచి వచ్చే పథకాలు అర్హులకు అందేందుకు, అలాగే రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందే వివిధ సేవలు సకాలంలో అందేందుకు పరస్పరం సహకరించుకుందామని అభిప్రాయ పడినట్టు వైసీపీ నేతలు తెలిపారు.

## కిచెన్ గార్డెన్... లతో పౌష్టికాహారం...!

- అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సిడిపిఓ విజయకుమారి



**కొయ్యూరు, పెన్ పవర్ నవంబర్: 11** :అంగన్వాడీ కేంద్రాలలో వర్కర్లు, హెల్పర్లు ప్రత్యేక దృష్టి సారించి స్థానికుల సహాయంతో కిచెన్ గార్డెన్ లను విధిగా ఏర్పరచుకోవాలని, తద్వారా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం లభ్యమవుతుందని కొయ్యూరు సిడిపిఓ విజయ కుమారి కోరారు. సోమవారం ఆమె మండలంలోని గాదిగుమ్మి , పెదమాకవరం, చుట్టుబంద అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ విజయ కుమారి తనిఖీ చేయగా, మండలంలోని మారుమూల టిటోరాల వీధి, ఆర్.దొడ్డవరం కేంద్రాలను సూపర్వైజర్ కనక మహాలక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను పరిశీలించారు. కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకొనుటకు సూచనలను సలహాలను అందించారు. పెదమాకవరం కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు టేక్ హెూ రేషన్ సిడిపిఓ చేతుల మీదుగా అందించారు. అలాగే అంగనవాడి కేంద్రాల నుండి సేవలను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

## అరగడాపల్లి గ్రావెల్ రోడ్డు పనులు పునః ప్రారంభం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీలో ఎల్లవరం నుండి అరగడపల్లి వరకు గల గ్రావెల్ రోడ్డు పనులు స్థానిక గ్రామస్తులు పునఃప్రారంభించారు. ఎల్లవరం నుండి అరగడపల్లి వరకు గ్రావెల్ రోడ్డు మంజూరు అయి ఉన్నప్పటికీ, గతంలో ఎలక్షన్ కోడ్, ఇతర కారణాలవల్ల పనులు మధ్యంతరంగా ఆగిపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను పదేపదే గ్రామస్తులు, స్థానిక సర్పంచ్, కూటమి నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేస్తుండటంతో ఎట్టకేలకు సోమవారం మళ్లీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అరడా సత్తిబాబు, బి జానకిరామ్,బి.వెంకటరావు, ఎల్ గంగరాజు, బి పండు,గంగరాజు, కూటమి నాయకులు మధు, చిట్టి బాబు,సర్పంచ్ భర్త వనపల రాజేష్ పాల్గొని పనులను పర్యవేక్షించారు.

# 1వ వార్డు రామాలయం వద్ద మండపం నిర్మిస్తా





**-మాజీ ఎంపిటిసి మాకిరెడ్డి అప్పారావు**

**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 11)** :నర్సీపట్నం మున్సిపాలిటీలోని ఒకటో వార్డు రామాలయం వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తానని, స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి అనుమతిస్తే, వాళ్ళ పెద్ద కుమారుడు చింతకాయల విజయ్ తో శంకుస్థాపన చేయిస్తానని మాజీ ఎంపీటీసీ మాకిరెడ్డి అప్పారావు ప్రకటించారు. సోమవారం ఉదయం కార్తీక మాసం పురస్కరించుకొని రెండవ వార్డ్ లోని శివాలయం వద్ద వార్డు ప్రజలకు, అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండో వార్డ్ లోని శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని టిడిపి నాయకులు చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నానని అన్నారు. తాను అయ్యన్న సోదరుల వద్ద శిష్యరికం చేశానని, వారి సహకారంతోనే రెండో వార్డులో శివాలయాన్ని, ఒకటో వార్డులో రామాలయాన్ని అభివృద్ధి చేశానన్నారు. ముఖ్యంగా సన్యాసిపాత్రుడు ప్రాద్బలంతో నిరుపయోగంగా ఉన్న శివాలయం ప్రాంతాన్ని అభివృద్ధి చేశానన్నారు. లయన్స్ క్లబ్ సహకారంతో శివాలయానికి ప్రహరీ నిర్మించామన్నారు. ఆలయ ప్రాంగణంలో తన సొంత నిధులతో మండపం నిర్మించి అయ్యన్నపాత్రుడు తండ్రి వరహాలు దొర పేరు పెట్టానని గుర్తు చేశారు. ఇప్పుడు కొంతమంది టిడిపి నాయకులు శివాలయం అభివృద్ధికి చింతకాయల పద్మావతి చొరవతో నిధులు వచ్చాయని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నానన్నారు. పార్టీలకతీతంగా శివాలయం అభివృద్ధికి తాను సహకరిస్తానన్నారు. తాను ఎప్పుడు ప్రజల సంక్షేమం, వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. గతంలో వార్డులో చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను వివరించారు. అదేవిధంగా ఒకటో వార్డు రామాలయం ఎప్పటి నుండో ఆదరణ లేక వెలవెలబోతుందని, ఆలయాన్ని అభివృద్ధి చేసి ఆ ప్రక్కనే ఉన్న యాగశాల ప్రదేశంలో కళ్యాణ మండపం నిర్మిస్తానని ప్రకటించారు. శివాలయం పనుల ప్రారంభం రోజునే స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి అనుమతిస్తే, వాళ్ళ పెద్ద కుమారుడు విజయబాబు దంపతులతో మండపం పనులు ప్రారంభిస్తానని ప్రకటించారు. మండపం నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు ఇప్పిస్తే సంతోషమని, ఒకవేళ ఇప్పించకపోయిన తన సొంత నిధులతో నిర్మించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. రెండు పనులకు స్థానికులతో కమిటీ వేస్తే బాగుంటుందని సూచించారు. ఆ అయ్యప్ప కరుణాకటాక్షాలతో ప్రజలందరూ బాగుండాలని అందులో తాను ఉండాలని కోరుకుంటున్నానని మాకిరెడ్డి అప్పారావు తెలిపారు.

## జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించాలి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 11:**జివో నెంబర్ 3 ను పునరుద్ధరించి,చట్టబద్ధత కల్పించి 100 శాతం ఉద్యోగాలు ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలకే కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా గాలికొండ ఎంపీటీసీ అపరంగి బుజ్జిబాబు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకు బహిరంగ సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో నెంబర్ 3 ని పునరుద్ధరించి ఆదివాసీలకు న్యాయం చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆదివాసి పక్షపాతినని నిరూపించుకోవాలన్నారు. మెగా డీఎస్సీకి ముందే జీవో నెంబర్ 3 పునరుద్ధరించి ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి నిరుద్యోగులకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని కోరారు. సోమవారము జీకే వీధి జిసిసి పెట్రోల్ బంక్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీగా వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ సీతారాంకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో



గాలికొండ ఎంపిటిసి బుజ్జి బాబు,గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ముర్ల చంటిబాబు,టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్,మన్యపుత్ర యువజన సంఘం అధ్యక్షుడు మడపల సోమేష్ కుమార్,నీలకంఠం, రాజుబాబు,వైసిపి నాయకులు కొర్ర బాబి,గిరిజన సంఘం మండల నాయకులు గెమ్మెలి పరమేష్,రామారావు,జికెవీధి వైఎస్ సర్పంచ్ రాంబాబు, ఆదివాసి నిరుద్యోగ యువత, తదితరులు పాల్గొన్నారు.

## జర్రెలలో కాఫీ రైతులకు అవగాహన సదస్సు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 11.**అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల జర్రేల పంచాయతీ కేంద్రంలో జర్రేల గ్రామ కాఫీ రైతులకు కాఫీ మార్కెటింగ్ పై అవగాహన కార్యక్రమాని కాఫీ లైజెన్ వర్కర్స్, జిసిసి సంయుక్తంగా నిర్వహించారు. ఈ సదస్సులో రైతులను ఉద్దేశించి కాఫీ అనుసంధాన కార్యకర్తలు నర్సింగ్, జగన్నాద్దాం మాట్లాడుతూ.. రైతులు బాగా పండిన కాఫీ పండ్లను మాత్రమే సేకరించి విక్రయించాలన్నారు. పక్వానికి వచ్చిన కాఫీ పండ్లను సేకరించి బేబీ పల్పర్ లో ఆడించి పది రోజులు డ్రాయింగ్ యార్డ్ లో ఆరబెట్టుకొని గిరిజన సహకార సంస్థలో విక్రయిస్తే రైతులకు అధిక ధరలు లభిస్తుందన్నారు. ఇంటి పరిసరాల్లోని మట్టినేలలో, పశువులశాల పక్కన, పేడ నీళ్లు చల్లిన ప్రదేశంలో కాఫీ పండ్లనుఆరబెట్టకూడదని దీనివల్ల కాఫీ పళ్ళ నాణ్యత తగ్గుతుందన్నారు. ఐటీడీఏ ఆద్వర్యంలో అరేబికా పార్చిమెంట్ కాఫీ 285, చెర్రీ కాఫీ 150 రూపాయలు, కాఫీ పళ్ళును 44 రూపాయలతో గిరిజన సహకార సంస్థ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి సేల్స్మెన్ హనుమంతరావు, రామూర్తీ, కాఫి లైజెన్ వర్కర్స్ ఈశ్వరరావు, గోపాల్, లైకోన్, శ్రీనివాసరెడ్డి, గణేశ్వరరావు, రామచందర్, యుగంధర్, ఆయా గ్రామాల కాఫీ రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 136వ జన్మదిన వేడుకలు



**అరకులోయ పెన్ పవర్ 11:**ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు ఈరోజు అరకు వేలి నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతరత్న స్వర్గీయ శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 136 వ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ పాచి పెంట చిన్న స్వామిమాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు తేదీ 11 - 11 -1888 సంవత్సరం నాడు జన్మించడం జరిగింది స్వాతంత్ర సమరయోధుడు భారతరత్న భారతదేశ మొట్టమొదటి కేంద్ర విద్యాశాఖ మంత్రివర్యులు భారతదేశానికి జాతీయ విద్యా విధానం అభివృద్ధి కొరకు కృషి చేసిన మహా గొప్ప వ్యక్తి అదేవిధంగా ఆయన పుట్టినరోజు సందర్భంగా భారత దేశంలో అందరు కూడా జాతీయ విద్యార్థినంగాజరుపుకుంటున్నాము కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ కోసం చాలా సేవ చేసినా వ్యక్తి అని ఆయన ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టకరము అని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయ సాధన కోసం యువత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని ఈ సందర్భంగా చిన్న స్వామి పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపరంగి వెంకట బాబు వంతల కొండలరావు బిమిడి మల్లేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9 కేజీల కణుజు మాంసం స్వాధీనం



**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 11)** :కోటవురట్ల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల మాంసం విక్రయాన్ని అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు.

9 కేజీల కణుజు మాంసం స్వాధీన పరుచుకున్నారు. నర్సీపట్నం రేంజర్ లక్ష్మీ నర్స్ మీడియాతో మాట్లాడుతూ కోటవురట్ల మండలం పండూరు దగ్గర కణుజు మాంసం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేశామన్నారు. ముద్దాయి అప్పారావు ఇంట్లో వెతకగా 9 కేజీలు కణుజు మాంసం దొరకిందన్నారు. అప్పారావును అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నామని, మాంసం స్వాధీన పరుచుకున్నామని లక్ష్మీనర్స్ తెలిపారు.

# 12,13వ తేదీలలో జిపిడిపిపై ఎంపీడీవో కార్యాలయం శిక్షణ కార్యక్రమం

**ఇంచార్జ్ ఎంపీడీవో ఇమ్మానియేల్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 11:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 12 మరియు 13వ తేదీలలో జిపిడిపి పై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ ఎంపీడీవో ఇమ్మానియేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 12వ తేదీ మంగళవారం పంచాయితీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు,మండల స్థాయి అధికారులకు మరియు వెలుగు వివో లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అలాగే 13వ తేదీన సర్పంచులకు ఎంపీటీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు, వెలుగు వివో ఏలు, సర్పంచులు ఎంపీటీసీలు విధిగా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.



# ఘనంగా సి.పి బ్రౌన్ 226 జయంతి వేడుకలు




**ఏ.యు.పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 11:**ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో సిపి బ్రౌన్ 226 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో ముందుగా సి.పి బ్రౌన్ చిత్రపటాని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆచార్య అప్పారావు మాట్లడుతూ సి.పి బ్రౌన్ తెలుగు సాహిత్యానికి ఆధ్యం పోశారు అని సాహిత్యం ఉన్నంత కాలం బ్రౌన్ చిరస్మరణీయు డు అని అన్నారు. ఆంగ్ల శాఖదిపతి బెన్నీ సి పి బ్రౌన్ సాహిత్యానికి చేసిన సేవ మరువలేనిదని అన్నారు.పరవస్తు ఫణిశయన సూరి మాట్లాడు తూ వేమన లాంటి మహాకవిని బయటికి తీసి ఎన్నో తెలుగు సాహిత్య తాళపత్ర గ్రంథాల్ని ప్రజలకు చేరువేటట్టు చేశారు సిపి బ్రౌన్ అని అన్నారు.ఆచార్య వెలమల సిమ్మన్న విద్యార్థు లు ఉద్దేశించి మాట్లాడుతూ ఆంధ్ర విశ్వ కళాప రిషత్తు తెలుగు శాఖలో సి.పి బ్రౌన్ 226 జయం తి వేడుకలు జరుగుతున్నందుకు చాలా సంతో షం ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ అమూల్యమైన తాళపత్ర గ్రంథాల సేకరణలను సంస్కరణలోను పరిష్కరణలోను ముద్రణలో నూ వ్యాకరణ రచనలోనూ నిఘంటు నిర్మాణ ములోను రచనలు రాయడంలోనూ వ్యాసాలు రాయడంలోనూ తెలుగు వాచకం రాయడంలో నూ తెలుగువారికి ఆదర్శప్రాయుడు మార్గదర్శి ప్రొఫెసర్ సి పి బ్రౌన్.తెలుగు సాహిత్యాన్ని రచించడంలోనూ పరిరక్షించడం లేను సాటిలేని మేటి తెలుగు ప్రజలంతా నాకు చదువు చెప్పిన గురువులే అని అన్నారు. 1825 నాటికి తెలుగు సాహిత్యంలో జీవము లేదు 30 సంవత్సరాల నిరంతర నిర్విరామంగా భాషా సాహిత్యాలును కష్టపడి సజీవం చేశానని ఘంటాపథంగా చెప్పిన పరిశోధకుడు విమర్శకుడు పరిశోధన పరమేశ్వరుడు ప్రొఫెసర్ సి పి బ్రౌన్ . సి పి బ్రౌన్ ఆంగ్లేయుడు అయినా పుట్టింది ఇండియాలోనే తెలుగు భాషా సాహిత్య అభివృద్ధికి కృషి చేసిన ఆంగ్లేయుడు చెప్పే సి పి బ్రౌన్. వలన వేమన వెలుగులోనికి వచ్చాడు బ్రౌన్ లేకపోతే వేమన మనకు పరిచయం చేసిన వారు ఎవరు లేరు ఖండాంతాతరాలలో తెలుగు భాషా సాహిత్యా లకు ఎనలేని గౌరవ స్థానాన్ని తెచ్చిపెట్టిన మ హన్నత మూర్తి బ్రౌన్. ఒక్క మాటలో చెప్పాలం టే తెలుగు భాషా సాహిత్యాల సమూద్ధరకుడు సి . పి బ్రౌన్ తెలుగు భాష సాహిత్యాల వికాసాని కి ఆదర్శమూర్తి సి పి బ్రౌన్ పెళ్లి కూడా చేసుకోలే దు భాషా సాహిత్యాల కోసం తన జీవితాంత ము కృషి చేసిన మహా పండితులు మహనీయు డు ఆ మహానీయుడికి పాదాభివందనాలు.

ఈ కార్యక్రమంలో పి. కన్నయ్య,డాక్టర్ ఈశ్వర మ్మ ,డాక్టర్ లావణ్య, డాక్టర్ వెంకటస్వామి, డాక్టర్ రత్న శేఖర్, డా.వెంకటేశ్వర్లు,డాక్టర్ సీతారత్నం, డాక్టర్ గిరీష్ కుమార్ , డాక్టర్ ఎం దాసు, డాక్టర్ ఎం ప్రతాప్, డాక్టర్ సూర్యనారా యణ, డాక్టర్ కృష్ణవేణి,మరియు పరిశోధక విద్యార్థి, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్య దర్శి గంట్ల శ్రీను బాబు,స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనరంజక బడ్జెట్

- బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్
- అన్ని రంగాలకు సముచితంగా నిధుల కేటాయింపు
- ఏ.పి.ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జి బాబూ రావు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, నవంబర్ 11 :**రాష్ట్ర అసెంబ్లీ లో ఆర్థిక శాఖ మంత్రి వయ్యవు ల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ జనరంజకంగా వుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జీ బాబూరావు కొనియా డారు. ఆయన సోమవారం మద్దిలపాలెం దరి పిఠాపురం కాలనీ లో గల జన శిక్షణ సంస్థాన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ తప్పిదాలు సరిచేసి
విద్య, వైద్యం, జల వనరులు, తదితర రంగాల కు అధిక కేటాయింపులు చేసిన మంచి బడ్జెట్ ఇది అన్నారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ అని ఆయన ప్రశంసించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించిన కూటమి ప్రభుత్వం మంచి బడ్జెట్ ప్రవేశ పెట్టింది అన్నారు. రైతులకు కేటాయింపులు పెంచేలా సముచిత రీతిలో నిధులు కేటాయించారు అని కొనియాడారు. ఇది మంచి ప్రయత్నం అని చెప్పక తప్పదు. రాష్ట్రంలో గుంతలు వున్న రోడ్లు బాగు పడతాయి. రాష్ట్రంలో 59 కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. కూటమి మూడు పార్టీల్లో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపుగా చైర్మన్ పోస్టులు వచ్చాయి అని గుర్తు చేశారు. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కి కేంద్రం నిధులు ఇస్తుంది అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా వుంది ఈ బడ్జెట్ అన్నారు. సిఎం చంద్ర బాబు నాయుడు అనుభవం రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ జనరంజకంగా వుందని ఆయన ప్రశంసించారు.

# రామ్ కి ఫౌండేషన్ వితరణ

**ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్నం భోజన పథకానికి వంట పాత్రల పంపిణీ .**





**పరవాడ (పెన్ పవర్) నవంబర్ 11:** గ్రామంలో ఉన్న స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు రామ్ కీ ఫౌండేషన్ వారు వంట పాత్రలు , స్టవ్, మిక్సర్ కుక్కర్ తదితర వంట పాత్రలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గిరిధర్ బక్షి ముఖ్య అతథిగా పాల్గొని మాట్లాడారు . ప్రభుత్వ పాఠశాలల నుంచి చదువుకుంటున్న ఎంతోమంది ఉన్నత శిఖరాలను అధిరోహించారని, పరవాడ పాఠశాలలో విద్యార్థులు కూడా కష్టపడి చదివి అత్యున్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. రామ్ కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కే శ్రీకాంత్ మాట్లాడుతూ రామ్ కి ఫౌండేషన్ సి ఎస్ ఆర్ ద్వారా ఫార్మాసిటీ పరిసర ప్రాంతాల స్కూళ్లలో అవసరమగు మౌలిక సదుపాయాల కొరకు రామ్ కీ ఫౌండేషన్ కృషి చేస్తుందని, గతంలో కూడా పరవాడ స్కూల్లో సెప్టిక్ ట్యాంక్ నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పరవాడ



స్కూలుకు కంప్యూటర్ ల్యాబ్ మంజూరు చేయటం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి చుక్క ఉమా మాట్లాడుతూ వంట పాత్రలు అందజేసినందుకు రామ్ కీ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు బి. అప్పలనాయుడు , ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కర్రిగోడా గ్రామం రోడ్డు పనులు పూర్తి చేయాలని సిపిఎం ఆందోళన.

- పనులు చేయకుండానే బిల్లులు చేసిన మండలాధికారులపై కఠినచర్యలు తీసుకోవాలి.



**అనంతగిరి, పెన్ పవర్ , నవంబర్11 :**
మండల కేంద్రంలో గుమ్మ పంచాయితీ నిమ్మ ఊట నుండి కర్రిగోడ,కదరేవు వరకు రోడ్డు నిర్మించాలని సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ రాస్తారోకో ధర్నా నిర్వహించారు.అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి ర్యాలీగా వెల్లి
ఎంపిడిఓ ఎ.వి.వి.కుమార్ కు వినతి పత్రం సమర్పించారు.
ఆందోళన కార్యక్రమంలో ముఖ్యతిధిగా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు సంఘీభావం తెలుపుతూ కార్యక్రమానుద్దేశించి మాట్లాడుతూ,మండల కేంద్రంలో రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో డోలీ మోతలతో సతమతం అవుతున్న గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మాణానికి నిధులు కేటాయించాలని 2022 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన గుమ్మ పంచాయితీ నిమ్మ ఊట నుండి కర్రిగోడ వరకు రూ 80లక్షలుకర్రిగోడ నుండి కదరేవు వరకు 22 లక్షలు మొత్తం రూ 10,200,000 ఒక కోటి రెండు లక్షల రూపాయలు అయితే రూ 7500000 రోడ్డు నిర్మాణం చేయకుండానే బిల్లులు మార్చి స్వాహా చేసిన గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులుపై అలాగే సంబంధిత గుత్తెందారుల పై తగుచర్యలు తీసుకొని రోడ్డు పనులు యధావిధిగా కొనసాగించి ఆగ్రామాలప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు లేనిపక్షాన దసలవారీగా ఆందోళన చేపట్టి మరింత ఉధృతం చేస్తామని రోడ్డు సమస్య పరిష్కారం అయ్యేధాక పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమెల నాగులు, కర్రిగోడ వార్డు మెంబర్ బద్నాయిన్న పెంటరావు, గిరిజన సంఘం కార్యదర్శి రాప్పు.రాజారావు ప్రజలు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టులో ఘనంగా సిపిఎం మండల మహాసభ





- జీఓ నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలి.
- గిరిజన ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలి.
- ఉపాధిహామీ పథకంలో 200 పనిదినాలు పెంచి దినవారి కూలీ 600 చెల్లించాలి.
- డిసెంబర్ 4, 5వ తేదీలలో జరుగు సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు.
- సిపిఎం జిల్లా కార్యదర్శి పాచిపెంట అప్పలనర్స.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 11.**అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో సిపిఎం మండల శాఖ మహాసభ ఘనంగా జరిగాయి. భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పిలుపుమేరకు సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద సోమవారం మండల వైస్ ఎంపీపీ 1 పాటు బోయి సత్యనారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొర్ర త్రినాథ్, పార్టీ కార్యదర్శి పాంగి భీమరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సిపిఎం మహాసభకు సిపిఎం జిల్లా కార్యదర్శి పాంచిపేట అప్పలనర్స ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటాన్ని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, సిపిఎం జెండా ఆవిష్కరణ చేశారు.
ఈ సంధర్భంగా సిపిఎం మండల మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనర్స మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశా నిర్దేశ కార్యక్రమాలను బలోపేతం చేయాలన్నారు. మండలంలో గల గ్రామాలలో త్రాగునీరు, రోడ్లు, గృహాలు, తదితర సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ట్రూ అప్ చార్జ్ పేరిట ప్రజలనడ్డి విరుస్తున్న ప్రభుత్వం తక్షణమే విద్యుత్ చార్జీలు ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నవంబర్ 8 తారీకు నుండి 14 వ తారీకు వరకు ప్రజాహెూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా పోరాటాలకు కార్యచరణ రూపుదిద్దాలని తెలిపారు. ఆదివాసుల జీవోలను, హక్కులను, చట్టాలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చెయ్యాలని, గిరిజన స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసులకు నూటికి నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ఆదివాసిలకు గృహాల మంజూరు చేయాలని, ఒక గృహ నిర్మాణానికి ఆరు లక్షలు నిధులు కేటాయించాలన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాల పంపిణీ, బీటీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకంలో 200 రోజుల పనిదినాలు కల్పించాలని, దినవారి కూలీ 600 పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాల అమలుకై పోరాటాలు చేయాలని, పలు అంశాలపై తీర్మానం చేశారు. సభలో చేసిన తీర్మానాలు భవిష్యత్తులో వాటి సాధన కోసం కార్యాచరణ చేపడతామన్నారు. ఈ మండల శాఖ సిపిఎం మహాసభలో కొర్ర శంకర్రావు, వంతాల లైకొన్, జి నారాయణ, జీనబంధు, కొర్ర నర్సయ్య, ధనుర్జయ్, డోమ్రు, టి గోపాల్, శ్రీను, రామదాసు పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గొన్న కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన సదస్సు.

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరవాడ డిఎస్పి కె.వి. సత్యనారాయణ,**






**లంకెలపాలెం ( పెన్ పవర్ )నవంబర్ 11:**
గొన్న కళాశాలలో సంకల్పం కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన సదస్సును సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరవాడ డిఎస్పి కెవి సత్యనారాయణ , సిఏ చంద్రశేఖర్
తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. మాదకద్రవ్యాల సేకరణ,స్వీకరణ అనేది ఒక పెద్ద సమస్యగా మారిందన్నారు. ఇది నిర్మూలించుటకై పోలీస్ శాఖ , రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు.. మాదకద్రవ్యాల వినియోగం అనేది దేశంలోని సామాజిక నిర్మాణాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా పదార్ధంపై ఆధారపడటం అనేది వ్యక్తి యొక్క ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా వారి కుటుంబాలు మరియు మొత్తం సమాజాన్ని కూడా దెబ్బతీస్తుందన్నారు. వివిధ సైకోయాక్టివ్ పదార్ధాల రెగ్యులర్ వినియోగం వ్యక్తి యొక్క జీవిత నాశనానికై దారితీస్తుంది అని తెలిపారు. ఈ పదార్ధాల స్వీకరణ నరాల-మానసిక రుగ్మతలు, హృదయ సంబంధ వ్యాధులు, అలాగే ప్రమాదాలు, ఆత్మహత్యలు మరియు హింసకు దారితీయవచ్చు అన్నారు .కాబట్టి పదార్ధ వినియోగం , ఆధారపడటాన్ని మానసిక-సామాజిక-వైద్య సమస్యగా చూడాలి అని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాల స్వీకరణ ఉచ్చులో పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని సూచించారు. విద్యార్థులందరి చేత మాదకద్రవ్యాలు తీసుకోమని.. తీసుకోకుండా ఉండేలా వారి కుటుంబ సభ్యుల్ని స్నేహితులను , మైనర్ బాలిక బాలికలను ప్రేరేపిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో గొన్న కళాశాల సెక్రెటరీ గొన్న హెమ్ చంద్ నాయుడు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంపత్ వినాయకునకు ప్రత్యేక పూజలు హీరోయిన్ లావణ్య త్రిపాఠి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 11 :**మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ సతీమణి హీరో యిన్ లావణ్య త్రిపాఠి ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ సంపత్ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజ లు నిర్వహించారు.హీరో వరుణ్ తేజ్ నూతన చిత్రం మట్కా ప్రమోషన్ లో భాగంగా ఆమె తన భర్త వరుణ్ తేజ తో కలిసి విశాఖ విచ్చేశారు ఈ సందర్భంగా విశాఖ విచ్చేసిన ఆమె ఉత్తరాంధ్ర ఆరాధ్యమమైన సంపత్ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి దర్శన అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు.

# గిరిజన నాయకులకు నామినేట్ పోస్టు వరించడంతో సంబరాలు..

**ఆనందంతో మిఠాయిలు పంచుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలు.**



**అనంతగిరి, పెన్ పవర్, నవంబర్ 11 :**
తమ ప్రియతమ నాయకులకు నామినేటేడ్ పదవులు వరించడంతో మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు,నాయకులు అంబేద్కర్ విగ్రహం ప్రాంగాణంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం జై టిడిపి జై జై చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేసి,విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు మిఠాయి తినిపించుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్బంగా మండల టీడీపీ అధ్యక్షులు అంటిపర్తి బుజ్జిబాబు మాట్లాడుతూ అరుకులోయ నియోజకవర్గంలో కీలక నాయకులైన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్,కు "జిసిసి" చైర్మన్ సియ్యారి, దొన్నుదొరకు "ఆర్టీసీ రీజనల్ చైర్మన్" గ నామినేటెడ్ పదవులు వరించడంతో తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నామని, అధినేత చంద్రబాబు నాయుడు, అరకులోయకు అత్యధిక రాజకీయప్రాధాన్య ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపి నాయకులు ఆనందరావు,మాజీ జెడ్పిటీసి అప్పారావు బొర్రా సర్పంచ్ జన్ని.అప్పారావు ఎస్.దొన్ను కళరాజు బిడ్డ.లక్ష్మణ్ తదితర సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం%డ% ఏకో ఫ్రెండ్లీ టూరిజం పై కార్యదర్శులకు సమావేశం : ఎంపీడీవో ఎ.వి.వి కుమార్.

- రిసార్ట్స్ యాజమాన్యం అధిక వసూలు చేస్తే చర్యలు తప్పవు
- హెూటల్స్,రిసార్ట్స్, కిరాణా షాపులలో డస్ట్ బిన్లు తప్పనిసరి



**అనంతగిరి,పెన్ పవర్, నవంబర్ 11 :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు ఎంపీడీవో ఏ.వి.వి కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు అనంతగిరి మండలంలో గల 24 పంచాయతీ కార్యదర్శులకు పారిశుద్ధ్యం మరియు ఎకో ఫ్రెండ్లీ టూరిజం పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఈ క్రింది అంశములపై సూచనలు ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో ఎ.వి.వి కుమార్ స్థానిక పాత్రికేయులకు తెలిపారు.రానున్న మూడు నెలలకు అనంతగిరి మండలంలో పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నదని గుర్తించి పర్యాటక ప్రాంతాలలో పారిశుధ్యం పై పంచాయితీ కార్యదర్శులు దృష్టి పెట్టాలని ప్రతి రిసార్ట్స్ మరియు హెూటల్స్ ,కిరాణా షాపుల్లో తప్పనిసరిగా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని చూశించడమైనది, రిసార్ట్స్ లు తప్పనిసరిగా రూమ్ వివరాలు , రూమ్ రెంటు ల వివరాలు పర్యాటకులకు కనిపించేలా డిస్ప్లే బోర్డు నందు నమోదు చేయాలి ఎవరైనా అతిక్రమిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని తెలపడమైనది,ప్రతి హెూటల్స్ ముందు ,కిరాణా షాపుల్లో డస్ట్ బిన్ లు గ్రామ పంచాయతీ వారే ఏర్పాటు చేసి తదనంతరం యూజర్ చార్జీలు వసూలు చేసి గ్రామ పంచాయతీ ఖాతనకు జమ చేయాలని తెలియజేయడమైనది,అదేవిధంగా ఎకో ఫ్రెండ్లీ టూరిజం లో భాగంగా ఎవరు కూడా ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ బాటిల్స్ వాడకుండా కేవలం జ్యూట్ బేగ్స్ , ఇస్తారుకులతో చేసిన ప్లేట్లు మాత్రమే ఉపయోగించాలని ఆమేరకు పంచాయితీ సెక్రటరీలు దృష్టి పెట్టాలని,పర్యాటక ప్రాంతాలలో పారిశుధ్యం మరింత మెరుగుపర్చేందుకు అదనపు పారిశుధ్య కార్మికులు ఏర్పాటు చేయాలని చూసించడమైనది, అదేవిదంగా పారిశుధ్య పనులు సక్రమంగా అమలు జరిగేలా ప్రతి శనివారం మరియు ఆదివారం రోజులలో సచివాలయం సిబ్బందికి విధులు కేటాయించాలని ఎంపీడీవో ఏ.వి.వి కుమార్ తెలిపారు.

## వైస్ ఎంపిపి భాగ్యవతి సొంత నిధులతో తత్కాలిక కల్వర్టు నిర్మాణం





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 11.**గ్రామంలో ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను చూసి వైస్ ఎంపిపి సిరగం భాగ్యవతి సొంత నిధులతో తాత్కాలికంగా కల్వర్టు నిర్మాణం చేపట్టారు. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల వనుగుమ్మ పంచాయితీ తర్లగూడ గ్రామ సమీపంలో గల కల్వర్టు ఇటీవల వర్షాలకు కోతకు గురై కల్వర్టు కొట్టుకుపోవడంతో స్థానికులు స్వతాగ ముందుకు వచ్చి కర్రలతో తాత్కాలిక నడక రహదారి నిర్మించుకున్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎం జన్మన్ పథకం ద్వారా గృహాలు మంజూరు చేయడంతో ఆ గ్రామనికి కొంతమంది స్థానికులకు గృహాలు మంజూరు అయ్యాయి. దీంతో గృహ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఇసుక సిమెంటు, ఇటుక, ఇనుము, రాయి, వంటి సామగ్రి తరలించేందుకు అవకాశం లేనందున ఏమి చేయలేక సమస్యను వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె స్పందిస్తూ ఆ గ్రామంలో తాత్కాలికంగా రాకపోకలకు రహదారిని ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహాయం అందించి జెసిబి తో రహదారి మరమ్మత్తులు చేపట్టారు. ఈ మేరకు గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం స్పందించి తర్లగూడ గ్రామంలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఆమె ప్రభుత్వానికి కోరారు. వైస్ ఎంపిపి చేసిన పనులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత దేవా, మల్లేశ్వరరావు, ధన్య, లక్ష్మీనారాయణ,రాజరావు,అర్జున్ లతో పాటు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 75 ఫిర్యాదులు






**విశాఖ క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 11 :**ప్రతీ సోమవారం పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 75 ఫిర్యాదులు రావడం జరిగినది

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఫిర్యాదుల పరిష్కా రంలో అలసత్వం చేయకండి అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన నగర పోలీసు కమీషనర్,అడిషనల్ డి.జి.పి, కమీష నర్ ఆఫ్ పోలీస్ %డ% అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ %ణతీ%.శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్ ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం డా.శంఖ బ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్ కమీషనర్ ఆఫ్ పోలీస్ మరి యు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గారు ఆదేశాల మేరకు డా.వి.బి.రాజ్ కమల్ ఎ.డి.సి.పి (అడ్మి న్) నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించి నారు,ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు డా.వి.బి.రాజ్ కమల్ ఎ.డి. సి.పి(అడ్మిన్) సమక్షంలోనగర సబ్-డివిజ న్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొ నీ, ఫిర్యాదులు స్వీకరించారు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 75 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యల ను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారుల కు అందజేసినారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమ స్యలను త్వరితగతిన పరిష్కరించవల సినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదా రులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహా లు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి బాల బాలికల నెట్ బాల్ పోటీలు





- రెండు విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన విశాఖ జట్టులు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న తమ్మిరెడ్డి శివశంకర్, రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్

**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 11**

గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధి కణితి జిల్లా ప్రాథమిక పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న అండర్-14 రాష్ట్రస్థాయి బాల బాలికల నెట్ బాల్ పోటీల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల నుంచి బాల బాలికల జట్లు పాల్గొన్నాయి అని మొదటి స్థానంలో గెలుపొందినవి మన విశాఖ జట్టులు అని స్కూల్ యాజమాన్యం వారు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన నాయకులు తమ్మిరెడ్డి శివశంకర్ మరియు రాష్ట్ర కార్యదర్శి,87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ఇక్కడ జరిగిన బాల బాలికల వేరు వేరు విభాగాల పోటీలలో ప్రథమ స్థానాలు మన విశాఖపట్నం కి రావడం గర్వంగా ఉందని.తన బాల్యం విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలోనే జరిగిందని. పిల్లలు ఆటలోనే కాక చదువులోని కూడా మంచి నైపుణ్యత కనపర్చాలని అన్నారు. ఈ సందర్భంగా బోండా జగన్ మాట్లాడుతూ ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించిన స్కూల్ యాజమాన్యం వారికి అభినందనలు తెలియజేశారు. బాల బాలికల విభాగాలలో విజేతలుగా నిలిచిన విశాఖపట్నం జట్టులకు అభినందనలు తెలియజేశారు.ఇంత మంచి కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములు చేసిన స్కూల్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వర్రే రాంబాబు,కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్,జాన్ రమేష్,కిరణ్, పాల్, స్కూల్ ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్, మన్నాజీ, నారాయణరావు, 13 జిల్లాల నుంచి వచ్చిన కోచ్ లు విద్యార్థి విద్యార్థినుల పాల్గొన్నారు.

## సిపిఎం ముంచంగిపుట్టు మండల కార్యదర్శిగా కొర్ర త్రినాథ్



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 11.**అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో సోమవారం జరిగిన సిపిఎం మహాసభలో సిపిఎం మండల కార్యదర్శిగా లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మండల కార్యదర్శి ఎన్నికల్లో మండలంలో గల సిపిఎం పార్టీ 11 మంది కమిటీ సభ్యులు కొర్ర త్రినాథ్ ను మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శి తో పాటు సిపిఎం మండల కమిటీని పార్టీ ఎన్నుకుంది. మండల కమిటీ సభ్యులుగా పి భీమరాజు, పి సత్యనారాయణ, ఎం ఎం శ్రీను, కె నర్సయ్య, కే శంకర్రావు, వీలైకొన్, జి నారాయణ, బి రాందాస్, గోపాల్ సభ్యులుగా ఉన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన మండల కమిటీకి మండల ప్రజల నుండి అభినందనలు వెలువెత్తున్నాయి.

## మాదకద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు






-విద్యార్థులకు డిఎస్పి మోహన్ పిలుపు

**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 11) :**మాదకద్రవ్యాల వినియోగంపై జరిగే అనర్థాలను వివరిస్తూ విద్యార్థులకు పలు అవగాహన సదస్సులు నర్సీపట్నం పోలీసులు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమం లో భాగంగా విద్యార్థులతో మమేకమైనట్లు డి.ఎస్.పి మోహన్ తెలిపారు. నర్సీపట్నంలో గాయత్రి, మదర్ తెరిసా, డీఎంకే ఒకేషనల్ కాలేజీ విద్యార్థులతో అవగాహన సదస్సు ను టౌన్ సిఐ గోవిందరావు నిర్వహించారు. ఈ సదస్సుకు డిఎస్పి మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మత్తులో పడి, బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగము, రవాణా చేయడం, సహకరించడం వంటివి చట్ట వ్యతిరేక కార్యక్రమాలని వివరించారు. క్షణికమైన ఆనందానికి ఆకర్షితులై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఈ సదస్సులో టౌన్ ఎస్ఐ లు ఉమామహేశ్వరరావు, రమేష్ లు పాల్గొన్నారు. అదేవిధంగా నర్సీపట్నం రూరల్ పోలీసులు వేములపూడి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజారావు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మాదకద్రవ్యాల రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా 9392918196 నంబర్ కు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

## మన్యంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యం.

- బిజెపి మండల కార్యవర్గ సమావేశంలో తీర్మానం.
- పాడేరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కృష్ణారావు.



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 11:-** భారతీయ జనతా పార్టీ అల్లూరి ఏజెన్సీలో బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలందరూ పనిచేయాలని భారతీయ జనతా పార్టీ పాడేరు నియోజకవర్గ కన్వీనర్, ఏపీ ట్రైకర్ డైరెక్టర్ కూడ కృష్ణారావు అన్నారు. సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు సాగిన బాలకృష్ణ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణారావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని, సభ్యత్వ నమోదు తోనే పార్టీ బలోపేతానికి అవకాశాలు ఉన్నాయని, వీలైనంత త్వరగా సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను బడుగు బలహీన పేద ప్రజలకు అందించడమే లక్ష్యంగాకూటమినాయకులు పనిచేయాలన్నారు. కుల, మతాల తారతమ్యం లేకుండా, పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ పండా ఈశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మర్రి సాంబశివ, యువ మోర్చా మండల అధ్యక్షుడు దేపూరు సోమలింగం, కోశాధికారి వసుపరి శ్రీను, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు వంటారి చిన్నారావు, మండల కార్యదర్శి మాతే లక్ష్మణరావు, మర్రి శ్రీను, బొబ్బిలి సింహాచలం, రాంబాబు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపల జోగిరాజు ఆధ్వర్యంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం





**పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు బోండ్ల చిరంజీవి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో జీకే వీధిలో బిజెపి మండల అధ్యక్షుడు వనపల జోగిరాజు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ఆదేశాల మేరకు పార్టీ యొక్క సిద్ధాంతాలను బూత్ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ ఫలాలు అట్టడుగు వర్గాల వారికి కూడా చేరేలా ప్రజలకు అవగాహన కల్పించి పార్టీ యొక్క సిద్ధాంతాలను విధివిధానాలను అవగాహన కల్పించడానికి బూత్ ఇంచార్జ్, శక్తి కేంద్ర ఇంచార్జ్, ఆర్వోలు, ఏ ఆర్ ఓ లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు బోండ్ల చిరంజీవి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందువలన ఏఆర్వోలుగా కాకూరి శేఖర్,గెమ్మెల త్రినాధులను నియమించటం జరిగిందని పార్టీ కార్యకలాపాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి పర్యవేక్షణ, సుముకత స్థానాలను గుర్తించి జిల్లా రాష్ట్ర పార్టీకి తెలియపరచి బిజెపి పార్టీ యొక్క సిద్ధాంతాలను ఆశయాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీకే వీధి ఎంపీటీసీ రీమల రాజేశ్వరి పాల్గొన్నారు. ఆదివాసి ఉద్యమనేత భగవాన్ బీర్సా ముండా జయంతి సందర్భంగా ఎంపీటీసీ రేమల రాజేశ్వరి సారాధ్యంలో బిర్షా ముండ ఫోటోకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్,నాయకులు లకే రామ్, లక్ష్మణ్,రామచంద్ర, మోహన్ సతీష్ దొర, రీమల పాల్, ప్రసాద్, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.



# సర్వం ప్రైవేటు మయం చివరికి ఇసుక తవ్వకాలు

- ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వడం అన్యాయం !
- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిపిఐ ఏ.ఐ.టీ.యూ.సీ డిమాండ్ !!
- అక్కయ్యపాలెం జె సి ఎల్ కార్యాలయం వద్ద నిరసన



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, నవంబర్ 11 :** ఇసుక తవ్వకాలు ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వడం పై సి.పి.ఐ ఏ.ఐ.టీ.యూ.సీ ధర్నా నిర్వహిం చారు, ధర్నాను నుద్దేశించి సిపిఐ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ఎం పైడిరాజు, జి ఎస్ జె అత్యుతరావు తదితరులు మాట్లాడుతూ 20 24 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం గెలిస్తే ఇసుక పాలసీ మారుస్తామని, ఆందరికి ఉచితంగా ఇసుక ఇస్తామని, సంక్షేమ బోర్డును పున:ప్రారంభించి భవన నిర్మాణ కార్మికులని ఆదుకుంటామన్నామని తెలిపారని, గతంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ, ఎఐటియుసిలు ఉచిత ఇసుక ఇవ్వాలని సంక్షేమ బోర్డు పున:ప్రారంభించాలని జరిపిన ఉద్యమానికి మద్దతు కూడా ఇచ్చారని కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే మొదటి సంతకం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఫైల్ మీద పెడతామని చెప్పిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చి నేటికీ అమలు జరపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి నెలలు గడుస్తున్నా 50,00,000 మంది భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనం కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డు నిధులు వినియోగంపై చర్చించి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దురదృష్టకరమని కొత్త ఇసుక పాలసీ ప్రవేశపెట్టారు కానీ అందరికీ ఇసుక ఉచితమేనని 'ప్రకటించారు గాని ఆచర ణలో చూసినప్పుడు ఇసుక ఉచితంగా రావడం లేదన్నారు. వెంటనే తగు చర్యలు తీసుకోవల సిందిగా సిపిఐ ఎ.ఐ.టి.యు.సి కోరుచున్నదని తెలిపారు.ఇప్పుడు ఇచ్చిన జి.వో. నెం. 66ను రద్దు చేయాలి. అలా చేయకపోతే కూటమి ప్రభుత్వం ఇసుక పాలసీ నిర్వీర్యం అవుతుం దని భావిస్తున్నామని ఇసుక మాఫియాను ఖచ్చితంగా అరికట్టాలని ఇచ్చిన మాట ప్రకారం సహజ ప్రకృతి సంపదఅయిన ఇసుకను ఉచిత సరఫరా చేసి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు నిర్మాణ రంగంపై ఆధారపడిన భవన నిర్మాణ కార్మికులకు మేలు చేకూరుతుందని కూటమి ప్రభుత్వం గ్రహించి సరైన నిర్ణయం తీసుకోవాలని సిపిఐ ఎఐటియుసి తరుపున సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో పర్యవేక్షణ అధికారి రవికుమార్ గారికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందజేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఆర్ శ్రీనివాసరావు, కె సత్యనారాయణ, కె సత్యంజనేయ, ఎం మన్మధరావు, ఎస్ కె రెహమాన్, జి రాంబాబు, జె డి నాయుడు,ఎం ఏ బేగం, ఎన్ నాగభూషణ రావు ఎన్ ఆసిరినాయుడు, ఎం రాము, ఏ రమణ, ఏ అన్నపూర్ణ, ఎన్ అన్నపూర్ణ, కె వనజాక్షి, బి పుష్పలత, ఏ దేముడమ్మ, కె లక్ష్మణరావు, సీహెచ్ కాసుబాబు, వి నల్లయ్య, ఏ ఆదినారాయణ తదితరులతో పాటు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 11 :-** 37 సంవత్సరాల తరువాత కలయిక మధురస్మృతులను నెమరు వేసుకున్న స్నేహితులు, చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987%-%88 పదోతరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా సాగింది. గత మూడు నాలుగు నెలలుగా ఒక వాట్సాప్ గ్రూపు క్రియేట్ చేసి 1987 -88 పదో తరగతి చదివిన విద్యార్థులు మొత్తము 102 మంది, ఇందులో కొంతమంది చనిపోవడం కూడా జరిగింది. చింతపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సెల్ ఫోన్ నెంబర్ తీసుకుని, ఒకరిని ఒకరు ఫోన్ నెంబర్ ద్వారా 50 మంది వరకు ఈ ఆత్మీయ కలయిక జరిగింది, వివిధ హోదాల్లో స్థిరపడిన వారందరూ 37 సంవత్సరాల తర్వాత పాఠశాల ఆవరణలో కలుసుకోవడంతో సందడి నెలకొంది. పాఠశాల ఆవరణమంతా కలియ దిరుగుతూ ఒకరినొకరూ ఆప్యాయంగా పలకరించుకుంటూ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మురిసిపోయారు. అప్పటి స్కూలు ఎస్ .పి ఎల్ పలాస బాలయ్య అధ్యక్షతన 10వ తరగతి చదువుకున్న తరగతి గదిలో ఎలా కూర్చునేవారో, ఎలా ఆడుకున్నారో అక్కడ కూర్చొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకొని స్నేహితులందరూ భావోద్వేగానికి లోనయ్యారు. క్రాస్ రూంలో ముందుగా చనిపోయిన తోటి విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వచ్చిన విద్యార్థులకు హాజరు వేసి, పలాస బాలయ్య మాట్లాడుతూ, ఇలా మనం కలుస్తాం అని జీవితంలో అనుకోలేదు, మీ అందరికీ రుణపడి ఉంటాను అని తెలియజేశారు ప్రస్తుతం పాడేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వనుమ చిట్టబ్బాయి మాట్లాడుతూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ,భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం చింతపల్లి పంచాయితీ పరిధిలోని మల్లవరం గ్రామంలో ఏర్పాటుచేసిన వనభోజన కార్యక్రమంలో ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం ఉత్సాహభరిత వాతావరణంలో ఏర్పాటు చేసుకున్న విందు భోజనాన్ని ఆరగించి, అనంతరం వచ్చిన పూర్వపు,విద్యార్థులకు, ఒకరిని ఒకరు పరిచయాలు చేసుకుంటూ వారు ప్రస్తుతం చేస్తున్న వారి హోదా లు, పరిచయం చేసుకొని , వచ్చిన స్నేహితులు అందరికీ జ్ఞాపకులను ఇచ్చి, చదువుకున్న స్కూల్ కి ఒక మెమోటో ఇవ్వడం జరిగింది, హృదయ భారంతో స్నేహితులంతా వీడ్కోలు తెలుపుకుంటూ తమ తమ గ్రామాలకు, గృహాలకు బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో పలాస బాలయ్య, దురియ హేమంత్ కుమార్, పడాల సత్తిబాబు, గుంటుపల్లి రమేష్ చౌదరి, సాయి రాజా రమేష్,గంగల జోగురాజు, సాయం సత్తిబాబు,రామకృష్ణ బేకరి శీను, చిట్టబ్బాయి, మర్రి గిరి రామచంద్రశాస్త్రి, శరభన పడాల్, సుదర్శన్, నగేష్, సూర్యరావు, ప్రసాద్, ఏ సత్యనారాయణ, బుక్క చిట్టిబాబు సింహాచలం,, డేవిడ్ , విజయ్ భాస్కర్ పడాల్, చిన్నబ్బాయి, దేవకాంత, భాగ్యలక్ష్మి, ఎం భారతి, జయలక్ష్మి,, లక్ష్మి, జ్యోతి, రమా కుమారి,రమాదేవి, సత్యవతి అమ్మాజీ, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.








# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం

**గాజువాక : పెన్ పవర్, నవంబర్ 11 :** ఉక్కునగరం సెక్టర్ -11లో గల శ్రిష్టి వరల్డ్ స్కూల్ లో లయన్స్ క్లబ్ మరియు శ్రిష్టి వరల్డ్ స్కూల్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని బ్రేకింగ్ బారియర్స్ అండ్ బ్రిడ్జింగ్ గ్యాప్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించింది. మధుమేహం నివారణ, నిర్వహణ మరియు సంరక్షణ గురించి సమాజానికి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

ముఖ్య అతిథి, ఆర్ఐఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ ఎం. సుజాత మాట్లాడుతూ, జీవనశైలిలో మార్పులు, సరైన ఆహార నియమాలు మరియు క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం ద్వారా మధుమేహ ప్రమాదాన్ని తగ్గించవచ్చని నొక్కి చెప్పారు. టైప్ 1 మరియు టైపు 2 మధుమేహం, లక్షణాలు మరియు ఆరోగ్యకరమైన బాడీ మాస్ ఇండెక్స్‌ను నిర్వహించాల్సిన అవసరాన్ని హైలైట్ చేసి చెప్పారు.

పిల్లల ఆరోగ్యంపై మొబైల్ ఫోన్లు వాడకం అధిక ప్రభావం చూపిస్తున్నాయని ముందస్తు జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు పి.కె.ఎం. లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపాల్ కిరణ్

విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.



అవగాహన సదస్సును అద్భుతంగా విజయవంతం చేసినందుకు డాక్టర్ సుజాత, లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపల్ కిరణ్ ను లయన్స్ క్లబ్ వారు మరియు పాఠశాల డైరెక్టర్ పి. సుశీలా రాణి హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# బౌడ శివాలయంలో కార్తీకమాసం పూజలు అభిషేకాలు,





**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 11:-** మండలంలోని కిటుముల పంచాయతీ పరిధిలోని బౌడ గ్రామంలోని శివాలయంలో నిత్య పూజలతో పాటు, అభిషేకాలు ప్రతిరోజు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం బౌడ శివాలయంలో ప్రతిరోజు అభిషేకాలు నిర్వహించబడతాయని, ఆలయంలో పూజారి అన్నివేళలా అందుబాటులో ఉంటారని, వివిధ పూజలు, అభిషేకాలు చేయించుకోదలచిన భక్తులు తమ గ్రామంలో ఉన్న శివాలయాన్ని దర్శించి అభిషేకాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు విరివిగా విరాళాలు అందించి ఆ శివుని కృపకు పాత్రులు కాగలరని, అలాగే ప్రతి ఒక్కరూ శివాలయానికి విచ్చేసి ఆ పరమశివుడ్ని దర్శించి తరించాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# టి.డి.పి సభ్యత్వం నమోదుకు విశేష స్పందన

సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి



**ములగాడ, పెన్ పవర్, నవంబర్ 11. :** జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గం 59 వ వార్డు పరిధి హిమాచల్ నగర్ లో టి.డి.పి సభ్యత్వం నమోదు సోమవారం నిర్వహించారు సభ్యత్వ నమోదు విశ్వనాధుల దినాకర్ ఆధ్వ ర్యంలో ఒక్క రోజులోనే 1000 మంది సభ్యత్వ నమోదు పశ్చిమ నియోజకవర్గంలో జరగడం చాలా ఆనందదాయకం, పార్టీ నిర్ణ యించిన లక్ష్యాన్ని మించి సభ్యత్వ నమోదు చేయడానికి నాయకులు, కార్యకర్తలు కృషిచే యాలని టి.డి పి జనసేన బి.జె.పి కోఆర్డినేటర్ విశ్వనాధుల దినాకర్ అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా విశ్వనాధుల దినాకర్ ముందుగా కాలనీ వద్ద ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు కోసం నాయకులును అడిగి తెలుసుకున్నారు, అనంతరం దినకర్ సభ్యత్వ నమోదును ఉద్దే శించి మాట్లాడుతూ ఎమ్మెల్యే గణబాబు నాయకత్వంలో పశ్చిమ నియోజక వర్గంలో పార్టీ క్యాడర్ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని ముమ్మరంగా చేయాలని తెలిపారు. అందరు కలసికట్టుగా పనిచేసి లక్ష్యాన్ని చేరుకో వడానికి కృషిచేయాల న్నారు. పశ్చిమలో సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని మించి చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ నిర్ణ యం తీసుకున్నా అది రాష్ట్ర శ్రేయస్సు కోసమే ఉంటుందని ప్రజల్లో గట్టి నమ్మకం ఉందన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షలు బీమా సౌకర్యం ఉంటుందని స్పష్టం చేశారు.అర్హు లకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వ డం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి మిత్తి రెడ్డి శంకర్త టిడిపి సీనియర్ నాయకులు ఇప్పు డు పూడి విజయభాస్కర్ దేవర ఈశ్వరరావుది బిజెపి నాయకులు సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ పోటీలలో స్వర్ణం సాధించిన బొంతు మౌనిక



**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 11) :** మహారాష్ట్రలోని బుస్వాల్లో జరిగిన ఆల్ ఇండియా మహిళల బాక్సింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహించిన, నర్సీపట్నంకు చెందిన బొంతు మౌనిక స్వర్ణం సాధించింది. ఈనెల 6 నుండి 10 వరకు జరిగిన పోటీలలో 80 కేజీల యూత్ విబాగంలో మౌనిక పాల్గొంది. నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో సాధన చేసి, జాతీయ స్థాయిలో ఎన్నో పతకాలు సాధిస్తున్న బొంతు మౌనికను పట్టణ ప్రముఖులు ప్రశంసించారు. ఈ పార్టీలో పాల్గొన్న జట్టును ద్రోణాచార్య అవార్డు గ్రహీత డాక్టర్ ఐ.వెంకటేశ్వరరావు తీసుకువెళ్లినట్లు కోచ్ అబ్బు తెలిపారు. పోటీలలో స్వర్ణం సాధించిన మౌనికను నింజాస్ అకాడమీ డైరెక్టర్లు, బాక్సర్లు, ఆర్మీ బాక్సింగ్ కోచ్ సన్యాసిరావు, కోచ్ శేఖర్ మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# ఉచిత ఇసుక దళారుల దోపిడీ అరికట్టండి.




**రాజమండ్రి రూరల్,పెన్ పవర్,నవంబర్,11:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక పాలసీ అధికార పార్టీ నేతలకు దళారులకు ఉపయోగ పడుతుందని, అంతేకాని ప్రజలకు మేలు జరగడం లేదని ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు విమర్శించారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షులు పందేళ్ళ బాను ప్రసాద్ నాయకత్వం లో ఉదయం 10 గంటలకు స్థానిక కలెక్టరేట్ వద్ద వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా కు ముందుగా ప్రదర్శన చేశారు ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలని, ఇసుక మాఫియా ను అరికట్టాలని, ఇసుకపై అధిక ధరలు నియంత్రించాలని సంక్షేమ బోర్డు ను పున ప్రారంభం చేయాలని నినాదాలు చేశారు ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పాలసీ ఇసుక విధానం అధికార పార్టీలు వారికే అమలు జరుగుతుందని, ప్రజలకు అమలు చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని,ఇసుకను దోపిడీ చేస్తున్న దోపిడీ దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మధు డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలకు సైతం ఇసుక దొరకడం లేదని, ఒక యూనిట్ ధర 5000 నుండి10000 వరకు అమ్మకం చేస్తున్నారని, ఇసుక ఆన్లైన్ కన్నా ఆఫ్లైన్ మార్కెటింగ్ అధికంగా,జరుగుతుందని,ఇసుకను అధికార పార్టీల వారు నిలువు దోపిడీ చేయడం వల్ల ఇసుక లేక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక రోడ్లు పాలై , అప్పుల పాలై,ఆర్థిక ఇబ్బందులకు, గురి అవుతున్నారని,సొంత ఊర్లో పనులు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లవలసిన పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని మధు ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పందేళ్ళ భాను ప్రసాద్ మాట్లాడుతూ ఇసుకను దోపిడీ చేస్తున్న దోపిడీ దళారులను అరికట్టి, ఇసుక నిల్వ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలని,ఇసుకను భద్రత యూనియన్ లకు అప్పగించాలని ఇసుకపై అధిక ధరలు నియంత్రించాలని, ఇసుకపై అన్ని రాయితీల పన్నులు రద్దు చేస్తే భవన నిర్మాణ కార్మికులకు, సామాన్య ప్రజలకు, ఇంజనీర్స్ కి, బిల్డర్స్ కి, ఇసుక అందుబాటులో ఉంటుందని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని ఆయన అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు, యూనియన్ జిల్లా కార్యదర్శి వీ మహేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని,కన్స్ట్రక్షన్ రంగంలో వసూలు చేస్తున్న 1 శాతం సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా సంక్షేమ పథకాలు ప్రారంభించాలని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న సుమారు అయిదు కోట్ల రూపాయల క్లెయిమ్స్ నిధులు తక్షణమే మంజూరు చేయాలని, నిర్మాణరంగంలో ముడి సరుకుల ధరలు సిమెంట్, స్టీల్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్, టైల్స్ గ్రానైట్ వుడ్ తదితర గృహ సామాగ్రిపై అధిక ధరలు నియంత్రించాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికునికి సంక్షేమ బోర్డు ద్వారా 6000 వృద్ధాప్య పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గత ప్రభుత్వం దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను తిరిగి బోర్డుకు జమ చేయాలని, భవన నిర్మాణ కార్మికుల నమోదు చేసుకున్న 24 గంటల్లో గుర్తింపు కార్డు మంజూరు చేయాలని, తదితర డిమాండ్ల అమలు ఈ ధర్నా నిర్వహిస్తున్నామని,ఈ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్ ఆందోళన ఉద్యమ కార్యచరణ మరింత పెంచుతామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చయ్య నాయుడు, శ్యామల రామకృష్ణ, మల్లయ్య పేట సత్యనారాయణ, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, జే సాయిబాబా కోల సురేష్ , జట్లసంఘము కార్యదర్శి సప్పరమణ, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ లావణ్య, కన్నయ్య, కొండలరావు, ఇతర కార్మిక సంఘాల తదితరులుమాట్లాడారు.

# చెట్టుకు నిప్పు తప్పిన ముప్పు





**ముమ్మిడివరం పెన్ పవర్ నవంబర్ 11:**స్థానిక మండలం మహిపాల చెరువు సెంటర్లో నిద్ర గన్నేరు చెట్టు మొదలు వున్న చెత్తకు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించాయి.దీనితో ట్రాఫిక్ కి అంతరాయం ఏర్పడింది వెంటనే రెవెన్యూ, ఎలక్ట్రికల్ మరియు పోలీసు వారి సహకారంతో ఫైర్ ఇంజిన్లుతో భారీ నిద్ర గన్నేరు చెట్టును నేలమట్టం చేసి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది

# డిగ్రీ కళాశాలకు రూ 2.10 లక్షల విరాళం



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:**ఆలమూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి నిమిత్తం అలాగే మొదటి సంవత్సరం విద్యార్థినీ,విద్యార్థుల ఫీజుల నిమిత్తం ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వారు రూ.2.10 లక్షల విరాళాన్ని అందజేశారు. కళాశాలలో చదివే డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థుల ఫీజుల నిమిత్తం రూ.1.63 లక్షలు, కళాశాలలో మంచినీటి సౌకర్యం,ఇన్వర్టర్ ఏర్పాటు తదితర అవసరాల కోసం రూ. 50 వేలు రూపాయలతో కలిపి మొత్తం రూ.2.10 లక్షలను కళాశాల ప్రిన్సిపాల్ డా. వి నరసింహస్వామికి ఆలమూరు ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుణ్ణం వీర్రాజు, జాయింట్ సెక్రెటరీ గారపాటి త్రిమూర్తులు సోమవారం అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించే మొదటి సంవత్సరం విద్యార్థుల ఫీజులను చారిటబుల్ ట్రస్ట్ భరిస్తుందని కనుక విద్యార్థులు అధిక సంఖ్యలో కళాశాలలో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం బాలస్వామి,సీనియర్ అసిస్టెంట్ తోట మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నాడ - మండపేట ప్రధాన రహదారి వెంటనే బాగు చేయాలి



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:**జొన్నాడ – మండపేట ప్రధాన రహదారిపై అడుగుకో గుంత, ప్రయాణమంతా చింత అన్నట్లుగా వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి గుంతల్లో పడి అనేకమంది వాహనదారులు గాయాల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గుంతలను పూడ్చి, రహదారిని బాగు చేయాలని సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో విజ్ఞప్తి చేస్తూ ఎంపీడీవో రాజుకు ఆయన వినతి పత్రం అందజేశారు.

# ఉమా కమాండంలేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

శివ నామస్మరణం తో మార్మోగిన ఆలయం





**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 11:** ఆధ్యాత్మిక కార్తీక మాసం రెండవ సోమవారం శైవ క్షేత్రాలన్నీ శివనామస్మరాలతో మార్మోగాయి.ర్యాలీ గ్రామంలో వేంచేసియున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ ఉమా కమాండంలేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది.సోమ వారం తెల్లవారి జామున కాలువ లో పుణ్య స్నానాలు ఆచరించి మహిళ భక్తులు కార్తీకదీపాలను వెల్లిగించి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణ చేసే భక్తులు, ఓం నమశ్శివాయ ఓం నమశివాయ అంటు శివనామస్మరాలతో ఆలయం అంత మారుమోగాయి . ఆలయ అర్చకులు గౌరీశంకర చార్యులు స్వామివారికి పంచామృతాలతో తైలాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అత్యధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.ఎక్కువ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లు ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి బి. వెంకటరమణమూర్తి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికి జరిమానా, ఇద్దరికి జైలు శిక్ష

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 11**: జగ్గంపేట పోలీసు సర్కిల్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ డ్రైవ్ లో నలుగురిపై కేసు నమోదు చేశారు. వీరిని సోమవారం పెద్దాపురం కోర్టులో హాజరుపరచగా ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా, మరో ఇద్దరికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు జగ్గంపేట సీఐ వైఆర్కె శ్రీనివాస్ తెలిపారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన ఆరుగురికి రూ.600 చొప్పున జరిమానా విధించారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని సీఐ వైఆర్ కె శ్రీనివాస్ హెచ్చరించారు.

# రైతులకు సబ్సిడీ ద్వారా సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ మంజూరు చేయాలి..



ఐటీడీఏ పీఓ కి వినతి పత్రం జేఏసీ నాయకులు...

**దేవీపట్నం,పెన్ పవర్,నవంబర్11:** ఆదివాసీ రైతులకు సబ్సిడీ ద్వారా సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ మంజూరు చేయాలని ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం కు వినతి పత్రం అందజేశామని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలంకు ఆదివాసీ రైతులకు సబ్సిడీ ద్వారా సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ మంజూరు చేయాలని, ముసురు మిల్లి ప్రాజెక్ట్ కాలువ కు దేవీపట్నం మండలం, ఇందుకూరు గ్రామ పంచాయితీ పరిధిలోని చిన్న భీంపల్లి గ్రామంలోని ఎర్ర చెరువు నుండి శరభ వరం గ్రామ పంచాయితీ పరిధిలోని ఎస్.రామన్న పాలెం గ్రామం వరకు పూడిక తీత తీయాలని, లేకపోతే ముసురు మిల్లి ప్రాజెక్ట్ కాలువ కు గండి పడే అవకాశం ఉందన్నారు. దేవీపట్నం మండలం, ఇందుకూరు గ్రామ పంచాయితీ పరిధిలోని కొత్త వీధి ఆంధ్ర ప్రదేశ్ బాలురు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఆటలు ఆదుకునేందుకు ఆట స్థలం మంజూరు చేయాలని, డ్వాక్రా గ్రూపులు లో అభయ హస్తం పథకం ద్వారా కట్టిన డబ్బులు బాండ్ కాల పరిమితి పూర్తి అయ్యిన వారికి తిరిగి డబ్బులు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం గతంలో కొండ పోడు పట్టాలు ఇచ్చిన ఆదివాసీ పేదలకు భూములు రీ సర్వే చేసి అప్పగించాలని వినతి పత్రం ద్వారా అందజేశామన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం ఐటీడీఏ పీఓ కట్టా సింహాచలం స్పందిస్తూ ప్రభుతం దృష్టికి తీసుకు వెళతానని తెలిపారన్నరన్నారు.ఈ కార్యక్రమంలో కుంజం చిన్నాలు దొర, ఈక నరసన్న దొర పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమాల కే.. రాష్ట్ర బడ్జెట్..

- విద్యా,వైద్యానికి పెద్దపీట :
- ఎమ్మెల్యేబండారు సత్యానందరావు

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 11:**అభివృద్ధి,సంక్షేమాలకు వారధిగా రాష్ట్ర బడ్జెట్ ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.తెలుగుదేశం,జనసేన,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సారిగా శాసనసభలో సోమవారం బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు,అలాగే అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని చెప్పారు.గత జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందని,వైసీపీ ప్రభుత్వ చేతగాని పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు.గత ప్రభుత్వ వైఫల్యాలతో అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యతా యుతంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని వారికోసం బడ్జెట్ లో విద్యా,వైద్యానికి పెద్దపీట వేశామని తెలిపారు.2.94 లక్షల కోట్ రూపాయల బడ్జెట్ లో బీసీ లకు,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల మీద దృష్టి సారించిన ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖకు 16 వేల 739 కోట్ల రూపాయలు కేటాయించిందని అలాగే రోడ్ల అభివృద్ధికి 9554 కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు.విద్యా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చే విధంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన కూటమి ప్రభుత్వం 30 వేల కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు.మహిళా శిశు సంక్షేమం కోసం 4280 కోట్ల,ఎస్సీ ల సంక్షేమం కోసం 18497 కోట్ల రూపాయలు,ఎస్టీ అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు,ఎస్టీ ల అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయించినట్లు బండారు సత్యానందరావు అన్నారు.



# నిర్ధేశించిన సమయంలో చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి..



**రాజమహేంద్రవరం రూరల్, పెన్ పవర్, నవంబర్ 11.** సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 26 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు ఇన్స్పెక్టర్( ఎస్ బి) శ్రీనివాస రావు గారు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి కుక్క దాడిలో వృద్ధుడు మృతి



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:** వీధి కుక్క దాడిలో ఒక వృద్ధుడు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన ఆలమూరు గ్రామంలో చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన అంగర సూర్యారావు (72) అనే వృద్ధుడు సోమవారం ఉదయం పింఢ ప్రధాన కార్యక్రమానికి కలవచర్ల గ్రామం చేరుకోగా ఒక్కసారిగా సూర్యారావు పై వీధి పిల్లల కుక్క దాడి చేసి బలంగా గాయపరిచింది. అప్పటికే అధిక రక్తస్రావం అయిన ఆ వృద్ధుడిని స్థానికుల సహకారంతో ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించి వ్యాక్సినేషన్లు అందించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సూర్యారావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి ప్రతి గ్రామంలో ఉన్న వీధి కుక్కలను నిర్మూలించవలసిందిగా పలువురు కోరుచున్నారు.

# జగ్గంపేటలో జాతీయ విద్యా దినోత్సవం




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 11:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల అధ్యాపకులు డాక్టర్ పివివి సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు, వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ బాలరాజు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మౌలానా అబుల్ కలాం అజాద్ అందించిన విశేష సేవలు, ఆయన విద్యా విధానంలో తెచ్చిన మార్పులు విద్యార్థులకు వివరించారు. ముందుగా అజాద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజీపీగా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణం



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 11:** ఆలమూరు న్యాయస్థానం ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన లాయర్ విద్యా ప్రసన్నను కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన పలువురు దళిత నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. విద్యా ప్రసన్న దంపతులకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. 33 సంవత్సరాల తరువాత ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళ ఏజీపీగా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణం అని వారు అన్నారు. కార్యక్రమంలో నల్లా వెంకటరమణ, కోనాల అంబేద్కర్, బహదూర్, పాలంగి రవిచంద్ర, సాలి సత్యనారాయణ, రాజశేఖర్, నెల్లి చిన్న, దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**మండపేట. పెన్ పవర్.నవంబర్ 11 :** మహిళలపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే112 కాల్ చేయాలని మండపేట టౌన్ ఎస్ఐ హరికోటి శాస్త్రి అన్నారు. మండపేట గరల్స్ హైస్కూల్ లో సోమవారం నిర్వహించిన మహిళా సంరక్షణ పై విద్యార్థినులకు ఏఎస్ఐ చిన్నారావుతో కలసి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశం లో విద్యార్థినులకు సమాజం లో మహిళలపై జరుగుతున్న దాడుల గురించి వివరించారు. ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలలో ఉపాధ్యాయుల మాట వింటే భవిష్యత్తు బాగుంటాదన్నారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్స్ వినియోగం తగ్గించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అదేవిధంగా ఈవిటీజింగ్, సోషల్ మీడియా, ఉమెన్ ట్రాఫికింగ్, చట్టాల గురించి వారికి వివరించారు. ఎవరైనా మిమ్మల్ని వేధిస్తుంటే 112 నంబర్ కు కాల్ చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళా సురక్ష టీమ్ సభ్యురాలు మహిళా కానిస్టేబుల్ పి వి దుర్గ,కానిస్టేబుల్ నాగముని, మహిళా పోలీస్ శ్రీదేవి పాల్గొన్నారు.

# ఆది దేవుడు ఆలయాలకు పోటెత్తిన భక్తులు





● భక్తులతో కిక్కిరిసి పలివెల శివ క్షేత్రం

**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు11:** పవిత్ర కార్తీక మాసం రెండవ సోమవారం కొత్తపేట.. నియోజకవర్గం లో గల శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. తెల్లవారు జామున నుంచే పెద్ద ఎత్తున భక్తులు కాలువల్లో పుణ్య స్నానాలు ఆచరించి, పచ్చని అరటి తొప్పలో ఆవునెయ్యి లో నానబెట్టిన పత్తిదూది ఒత్తులుగా చేసి అందులో ఉంచి కాలువ నీటపై అరటి తొప్పను వదిలి హారతులు ఇచ్చిన అనంతరం సమీపంలో గల శైవ క్షేత్రాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ముఖ్యంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రమైన కొత్తపేట మండల పరిధిలోని పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి దేవాలయం నందు తెల్లవారుజామునుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. తెల్లవారు జామున నుండే స్వామి వారి దర్శనం కోసం శివాలయం నందు బారులు తీరారు. అత్యధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. మరో ప్రక్క ఓం కార నాదంతో శివాలయాలు మార్మోగాయి. భక్తులు శివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ హర హర మహా దేవ శంభో శంకర అంటూ శివున్ని స్మరించి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లు ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు.

# జగ్గంపేటలో సందడి చేసిన హీరో వరుణ్ తేజ్





● ఘన స్వాగతం పలికిన జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 11:** సినీ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సోమవారం జగ్గంపేటలో సందడి చేశారు. మట్కా సినిమా ప్రమోషన్ లో భాగంగా వైజాగ్ నుంచి రాజమండ్రి వెళ్తుండగా మార్గ మధ్యలో జగ్గంపేట జేవీఆర్ సెంటర్ వద్ద జాతీయరహదారిపై జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, శ్రీవీరాంజనేయ ఫిల్మ్స్ అధినేత కొత్త చినవీరభద్రరావు(శివయ్య) హీరో కి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా హీరో వరుణ్ తేజ్ కి తుమ్మలపల్లి రమేష్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. హీరో వరుణ్ తేజ్ రాకతో హైవే ప్రాంగణమంతా అభిమానులతో నిండిపోయింది. ట్రాఫిక్ కు ఇబ్బంది కలగడంతో జగ్గంపేట పోలీసులు అక్కడికి చేరుకుని నియంత్రించారు. వరుణ్ తేజ్ అభిమానులకు అభివాదం చేస్తూ కారులో ముందుకెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి థియేటర్ తులా శ్రీను, శ్రీ వీరాంజనేయ ఫిల్మ్స్ బూర్లు సాయి, జనసేన నాయకులు సూరంపాలెం బాలు, జగ్గంపేట ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్, పాలెం బాబీ, సూరపురెడ్డి నరేష్, ఎంపీటీసీ దొడ్డా శ్రీను, జనసేన మండల యువత అధ్యక్షుడు మొగిలి గంగాధర్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, కాయల మణికంఠ, గోకేడ ప్రసాద్, రామిశెట్టి రాజు, మేడిబోయిన గంగాధర్, పాటంశెట్టి రమేష్, ఎస్విఎఫ్ నాగేశ్వర థియేటర్ మేనేజర్ శ్యామ్, సిబ్బంది, మెగా అభిమానులు, జన సైనికులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం అజాద్ కు నివాళు లర్పించిన జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 11:** జగ్గంపేట హైస్కూల్ వద్ద వందన యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై అజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అబుల్ కలాం అజాద్ స్వాతంత్ర సమరయోధుడు భారతరత్న మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా విద్యా రంగంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చారన్నారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులి ప్రసాద్, జనసేన నాయకులు మాదారపు వీరబాబు, సురపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను వడ్లపాటి జయబాబు ఉన్నారు.

# మహిళల సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన

పరిస్థితులకు అనుగుణంగా మహిళలు ధైర్య సాహసాలు కలిగి ఉండాలి






**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 11:** ఆత్రేయపురం మహాత్మా గాంధీ కళాశాలలో సోమ వారం విద్యార్థులకు మహిళలుకు పోలీస్ వారు సంరక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్.విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్ఐ ఎస్.రాము పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని మహిళలు విద్యార్థులు వాటికి అనుగుణంగా ఉంటూ ధైర్య సాహసాలు పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసులు వారు తెలియజేయాలని సీఐ సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు.

# ఆదర్శనీయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్



● ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

● అసెంబ్లీ ఆవరణలో నివాళి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11:** దేశ స్వాతంత్ర్య సముపార్జన, దేశ నిర్మాణంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సహకారం అపారమైనదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), తదితరులు పేర్కొన్నారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి ని పురస్కరించుకుని అసెంబ్లీ ఆవరణలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యేలు తదితరులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నవంబరు 11న మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిస్తారని, దేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గౌరవార్థం ఈ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దూరదృష్టి కారణంగానే దేశంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఏర్పడి, ఉన్నత విద్యకు అత్యున్నత మార్గం ఏర్పడిందన్నారు. ఆజాద్ను దేశంలో ఉన్నత విద్యకు ఊపిరిపోసిన మహనీయునిగా అభివర్ణిస్తుంటారని పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో విద్యా రంగంలో ఆయన చేసిన కృషిని చేశారని కొనియాడారు. మొదటి విద్యా మంత్రిగా, స్వాతంత్ర్యానంతరం దేశంలోని గ్రామీణ పేదలకు, బాలికలకు విద్యను అందించడంపై ఆయన దృష్టి సారించారని గుర్తు చేశారు. దేశాభివృద్ధిలో ఆజాద్ అదించించిన సహకారం స్వాతంత్ర్య ఉద్యమానికి మించినదని కొనియాడారు. దేశానికి, ఉన్నత విద్యకు ఎనలేని సేవ చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం





- ప్రభుత్వం చేసే తప్పులు గురించి మాట్లాడితే నేరమా
- మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11 :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన ఎమర్జెన్సీ నాటి పాలను తలపిస్తుందని మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం మార్గాన్ని ఎస్టేట్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగ ఇచ్చిన హక్కులను టిడిపి ప్రభుత్వ కాలరాస్తుందని విమర్శించారు. గతంలో రెడ్ బుక్కు పట్టుకుని ఎవర్ని వదిలేది లేదని లోకేష్ ఎన్నో అవాకులు చవాకులు మాట్లాడలేదా ?అని ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాట తీస్తా , నార తీస్తాను అనలేదా ? అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక డిక్టేటర్ షిప్ లో ఉన్నామా ? అర్థం కావడం లేదని విచారం వ్యక్తం చేశారు. 2019లో వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అప్పటి ఎన్నికలలో 50 శాతం ఓట్లు వచ్చేయని గుర్తు చేశారు. వైయస్ జగన్ సైకో జగన్ అంటూ ఎన్నోసార్లు మాట్లాడారని, మీపై ఎన్ని కేసులు పెట్టాలని అన్నారు. టిడిపి అఫీషియల్ పేజెస్ లో గత ప్రభుత్వంపై అబద్ధపు రాతలు రాశారని పేర్కొన్నారు. సాక్షాత్తు ఈనాడు, ఆంధ్రజ్యోతి పేపర్లలో ఎమ్మెల్యేలు బ్రాందీ షాపులు పై పర్సెంటేజీలు తీసుకుంటున్నారని ఆరోపించారని వివరించారు. ఫ్రీ ఇసుక ఎక్కడ దొరుకుతుందని ప్రశ్నించారు. సాక్షాత్తు ఈనాడు పేపర్ లోనే రోడ్ కం రైల్వే బ్రిడ్జి వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఇసుక దోపిడీ జరుగుతున్నట్లు పేపర్లో రాశారని అన్నారు. ఈవీఎం ఎమ్మెల్యే సమక్షంలోనే దారుణంగా ఇసుకను దోచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై గొంతెత్తుతుంటే కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెడతారో పెట్టండి అని సవాలు చేశారు. సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యా యని ప్రశ్నించారు. గతంలో జగన్ ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో తల్లులు ఖాతాలో డబ్బులు వేసే వారిని ప్రస్తుత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఖాతాలో డబ్బులు వేస్తామని హామీ ఇచ్చి దానిని అమలు చేయడం లేదని అన్నారు. సోషల్ మీడియాలో ప్రభుత్వం పై కామెంట్ చేసిన వారిపై కేసులు పెట్టి వేధిస్తున్నారని వివరించారు. ఇంటూరి రవీంద్ర ను రాజమండ్రి స్టేషన్లో ఉంచారని అన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే గొంతు నొక్కుతారా అని ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులు మర్చిపోమని అన్నారు. గతంలో సామాన్య రైతుగా ఉండే నందిగం సురేష్ ను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంపీని చేశారని తెలిపారు. సోషల్ మీడియా వారియర్స్ కు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం నాలుగు లక్షల మంది వాలంటీర్లను గాలికి వదిలేసిందని విమర్శించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి బహిరంగంగానే వాటా అడిగారని ఆయన పై ఏ చర్య తీసుకున్నారని ప్రశ్నించారు. అమ్మకు బడి నాన్నకు బుడ్డి, సైకో జగన్ అంటూ నోటికి వచ్చినట్లు మాట్లాడిన టిడిపి నాయకులపై ఏ చర్య తీసుకోవాలని ప్రశ్నించారు. అధికారం ఒకరి సొత్తు కాదని, ప్రతిదానికి లెక్క ఉంటుందని హెచ్చరించారు. డ్రైనేజీ నీరు నేరుగా గోదావరిలో కలుస్తుంటే భక్తులు పుణ్యస్నానాలు ఎలా చేస్తారని అన్నారు. ఈ సంఘటనపై 3 టౌన్ పోలీస్ స్టేషన్లో చేపల రాజు అనే వ్యక్తి తో కేసు పెట్టించారని అన్నారు. ఇన్ని కేసులు పెడతారో చూస్తామని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి గొంతుక విప్పుతామని అన్నారు. మూలగొయ్యిలో యువకుడుపై దాడి చేశారని ప్రత్యక్షంగా వీడియోలు కూడా ఉన్నాయని తెలిపారు. అయినా పోలీసుల వద్ద నుంచి స్పందన లేదన్నారు. మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా..? లేక నార్త్ కొరియా అధ్యక్షుడు కిమ్ పాలనలో ఉన్నామా..? అన్నట్లుండన్నారు. ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ అనుసరిస్తుందని అన్నారు. సోషల్ మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విఘాతం అని హెచ్చరించారు. సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టులు చేసి, ఏ కోర్టులో హాజరు పరుస్తున్నారో కూడా తెలియటం లేదని అన్నారు.

## కె గంగవరంలో నగర సంకీర్తన.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 11:** మండల కేంద్రమైన కె గంగవరం గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా అఖండ రామనామ భజన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ భజన సమాజం, బృందావన విహారి మహిళ భజన సమాజం సంయుక్త ఆధ్వర్యంలో నగర సంకీర్తన భజన కార్యక్రమం నిర్వహించారు. గంగవరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో భజన సంకీర్తన వినిపించారు. ఈ కార్యక్రమంలో యినకొండ రామారావు,దునే ఏసు,దునే శ్రీనివాస్,లక్ష్మి శ్రీనివాస్,గంగాపాత్రుల సత్యనారాయణ,విల్లా సత్యనారాయణమూర్తి భజన కళాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉమాశంకర గౌరీదేవి జాతర



**కరప, పెన్ పవర్, నవంబర్ 11:** కరప మండలం నడకుదురులో ఆదివారం రాత్రి తెల్లవార్లు ఉమాశంకర గౌరీదేవి జాతర మహోత్సవాన్ని ఆగ్రామ వెలమ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏడాది విడిచి ఏడాది కార్తికమాసంలో ఈసంబరాన్ని నిర్వహిస్తారు. ఉదయం ఉమాశంకర గౌరీదేవికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వెలమ సామాజికవర్గంవారి ఆరాధ్యదేవత ఉమాశంకర గౌరీదేవి అమ్మవారిని గ్రామంలో ఇంటింటికీ తిప్పుతూ గ్రామోత్సవం జరిపారు. గ్రామస్తులు అమ్మవారికి పాన్పులువేసి, నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ప్రతివీధిలో ట్రాక్టర్లపై కన్నులు మిరుమిట్లు కొలిపే లైటింగ్ ఏర్పాటుచేసి భారత, రామాయణ ఇతిహాసాలలోని సన్నివేశాలను ప్రదర్శించారు. ఆర్కెస్ట్రా డీజే వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో రాత్రి, తెల్లవార్లూ జాతర నిర్వహించారు. వైఎస్సార్సీపీ కాకినాడజిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి కురసాల కన్నబాబు, ఎంపీటీసీ సభ్యురాలు పైలా రామతులసి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు జవ్వాది సతీష్, వైఎస్సార్సీపీ నాయకులు పైలా గోవిందు, గోమాడి ఏసుబాబు, పోతల లోవ ప్రసాద్, ఎడ్ల కృష్ణార్జున, యాసలపు గోవిందు, గూనూరు రామకృష్ణ, అల్లు శ్రీనివాస్ తదితరులు ఉమాశంకర గౌరీదేవిని దర్శించుకుని, పూజలుచేశారు. ఉత్సవ కమిటీవారు. గ్రామపెద్దలు భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కాకినాడరూరల్ సీఐ చైతన్యకృష్ణ ఆధ్వర్యంలో కరప ఎస్ఐ టి. సునీత, ఏఎస్ఐ వి.సూరిబాబు సిబ్బందితో కల్సి బందోబస్తు నిర్వహించారు. కరప పరిసర మండలాల నుంచి అధికసంఖ్యలో భక్తులు, వివిధపార్టీల నాయకులు తరలివచ్చి ఉమాశంకర గౌరీదేవి జాతరను తిలకించారు.

## సంక్షేమ ఫలాల కోసం ఆధార్ లింక్ తప్పనిసరి



- ఎంపీడీవో రామకృష్ణ

**గంగవరం ,పెన్ పవర్, నవంబర్ 12:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు అందాలంటే బ్యాంక్ ఖాతా ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ఎంపీడీవో పి జి రామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని ఆమదాలబంద లో పోస్టర్ శాఖ చేపట్టిన బ్యాంక్ ఖాతాల ప్రారంభం ఎన్ పి సి ఎల్ లింక్ ప్రత్యేక శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే బ్యాంకు ఖాతాలు ఉన్న లబ్ధిదారులు ఆధార్ అనుసంధానం స్టేటస్ ను చెక్ చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతాలేని వారందరూ గ్రామాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాల్లో ఎకౌంట్లో ప్రారంభించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం ఏపీఓ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణస్వామి ,పోస్టల్ సిబ్బంది ఉన్నారు.

## రామకృష్ణ మిషన్ అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 11** :రామకృష్ణ మిషన్ ధర్మవైద్యశాల అధ్వర్యంలో స్థానిక గోదావరి గట్టున గల రామకృష్ణ మిషన్ వద్ద మూర్ఛ వ్యాధులు రక్తపోటు మధుమేహ వ్యాధుల వైద్యశిబిరం నిర్వహించి నట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామీ పరిజ్ఞేయనంద మహారాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ వైద్య శిబిరం లో సుమారు 600మంది రోగులకు డాక్టరు గోపాలం శివన్నారాయణ మూర్ఛవ్యాధి రక్తపోటు మధుమేహం వ్యాధులపై అవగాహన కల్పించారు. రోగులందరికి ఆహార నియమాలు పట్ల తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ వైద్య శిబిరంలో కోమలి, రామకృష్ణ మిషన్ ధర్మవైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్లో సామాన్య ప్రజలకు అన్యాయం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 11:** రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు అంకెల గారడీలతో ప్రజలను భ్రమల్లో ఉంచే ప్రయత్నం చేస్తోందని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు విమర్శించారు. విపరీతంగా పెరిగిన ధరలతో సామాన్యులు, పేద ప్రజలు విలవిలలాడిపోతూ ఉంటే కనీసం ధరల ఊసే ఎత్తకుండా ప్రభుత్వం వ్యూహాత్మక మౌనం పాటిస్తుందని దుయ్యబట్టారు. బడుగు వర్గాలకు కూడా అరకొర కేటాయింపులు చేసి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, బీసీ సబ్ ప్లాన్ కేటాయింపులు లేకుండా ఎన్నికల హామీలు నీరుగార్చేసి మోసం చేశారన్నారు. వ్యవసాయ రంగానికి 11 వేల కోట్లు చాలీచాలని నిధులు కేటాయించి రైతులను, కౌలు రైతులను దారుణంగా అవమానించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది పేదలు ఇళ్ళ స్థలాలు కోసం నిరీక్షిస్తుంటే కేవలం ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక లక్ష 79 వేల గృహాలు మాత్రమే మంజూరు చేయాలని గృహనిర్మాణ శాఖ ప్రతిపాదనలు చేయడం సిగ్గుచేటన్నారు. కార్మికులు, కర్షకులు, అసంఘటిత రంగ కార్మికులు, భవన నిర్మాణ రంగ కార్మికులు, చిన్న తరహా ఉద్యోగుల సంక్షేమం గురించి ప్రస్తావన లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల కాలంలోనే దారుణమైన ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న ఈ దగా కూటమి ప్రభుత్వంపై రాబోవు రోజుల్లో ప్రజలను సమీకరించి నిరంతర పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్.



**అమలాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 11 :**భారత ప్రథమ విద్యాశాఖ మంత్రి, భారతరత్న డాక్టర్ అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక 13వ వార్డు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఉర్దూ పాఠశాలలో 137 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకల్లో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి పాల్గొని ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఉర్దూ పాఠశాల లోని చిన్నారులతో కలసి కేక్ కట్ చేసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత విశేషాలను చిన్నారులతో పంచుకున్నారు అలాగే ఎంపీ విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్స్ పంపిణీ చేశారు

ఈ కార్యక్రమం లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ కోనసీమ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ బషీర్, ఎన్డీఏ కూటమి, నాయకులు, జనసేన నాయకులు, వీర మహిళలు,ముస్లిం సోదరులు, చిన్నారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రియల్ ఎస్టేట్ మాఫియాను అరికట్టాలని వినతి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 11:**రియల్ ఎస్టేట్ మాఫియా అరికట్టాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. తాడేపల్లిగూడెం పట్టణం, చుట్టుపక్కల గ్రామాలను ఆనుకొని ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూములపై రియల్ ఎస్టేట్ మాఫియా దృష్టి సారించిందని తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో కె.ఆర్.పురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. శివ నారాయణ రెడ్డికు వ్యవసాయ కార్మిక సంఘం వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్ గ్రామాలైన పెదతాడేపల్లి, పడాల, కుంచనపల్లి, ప్రత్తిపాడు, పెంటపాడు, జట్లపాలెం, తాళ్ల ముదునూరు పాడు,దర్సిపర్రు, జువ్వలపాలెం, ఆరుగొలను గ్రామాలను ఆనుకొని ఉన్న పుంత పోరంబోకు, కాళ్లదారి, బండి దారి, పంట బోదులు, కుంటలు, ప్రభుత్వ చెరువులు, భూములు, ప్రైవేట్ చెరువులు నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు అరాచకాలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రజా ప్రతినిధులను మననం చేసుకుంటూ పాలకుల అండదండలతో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడుతునారని వివరించారు. అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి స్థలాలు విక్రయిస్తున్నారని ఆరోపించారు. అనధికార లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసుకున్నవారు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .భూ బదలాయింపు చేయకుండానే పంట భూములు పూడ్చి వేస్తున్నారని, మైనింగ్ అనుమతులు లేకుండానే గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా తవ్విన గ్రావెల్ ను వాటిని పూడ్చేందుకు వినియోగిస్తున్నారని తెలిపారు. ఏ అధికారి అటువైపు కన్నెత్తి చూడదని పరిస్థితి ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఎయిర్ పోర్ట్ భూములను కూడా భూ బకాసురులు భూదందా మాఫియా ముసుగులో క్రయవిక్రయాలకు గురవుతున్నాయని వివరించారు. ఈ అక్రమ లే-అవుట్ల ఏర్పాటుకు రెవెన్యూ సిబ్బంది నుంచి మున్సిపల్ యంత్రాంగం వారి సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగుతుందని ఆయన వివరించారు. దీనికి కారుకులైన రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగంపై మేజిస్ట్రేట్, ప్రత్యేక అధికారిని నియమించి, విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని ఆయన కోరారు.

## శివనామ స్మరణతో దద్దరిల్లిన శైవ క్షేత్రాలు.



**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 11**: కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో మండలంలోని శైవ క్షేత్రాలు శివనామస్మరణతో దద్దరిల్లాయి తెల్లవారుజామున మూడు3.30 నిమిషాల నుండి స్వామివారికి అభిషేకాలు అర్చనలు వేద పండితులు నిర్వహించారు డి. భీమవరం రోడ్లో స్వయంభుగా వెలసిన శ్రీ ఉబ్బలింగేశ్వర ఆలయంలో స్వామివారికి అభిషేకాలు అర్చనలు వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ఘనంగా సాగింది సుమారు సోమవారం 2వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా. అలాగే అనిగేరు రోడ్డు సమీపంలో వేంచేసియున్న నాగలింగేశ్వర ఆలయంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు అడ్డతీగల పవన్ గిరి దేవస్థానంలోనూ తెల్లవారుజాము నుండి అభిషేకాలు అర్చనలు జరిగాయి. మండలంలోని పైడి పుట్ట శివాలయంలోనూ భక్తులు పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాజకీయాలపై జనసేనాని పట్టు



విజయవాడ, నవంబర్ 11, పెన్ పవర్: ఒకటి మాత్రం నిజం.. ఏపీ పాలిటిక్స్ ను దగ్గర నుంచి పరిశీలించిన వారికి ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. అదే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉంటేనే పాలిటిక్స్ ఉంటాయి. లేదంటే లేదు అన్నట్లుగా ఏపీ రాజకీయాలు నడుస్తున్నాయి. ఇటు అధికార పక్షం గాని, అటు విపక్షం గాని పవన్ నామస్మరణ లేకుండా మాత్రం పూట గడవటం లేదు. పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో నెంబర్ వన్ గా నిలిచారంటే వినేవాళ్లకు అతిశయోక్తి అనిపించొచ్చు గాని.. ఆయన చేతుల మీదుగానే రాజకీయాలు నడుస్తున్నాయన్నది వాస్తవం. ఆయనతో గొడవలు పెట్టుకుంటే లాస్ అయ్యేది తమదేనన్న భావన మిగిలిన రాజకీయ పార్టీల నేతలకు బలంగా పడిపోయింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మళ్లీ ఎన్నికలకు ముందు తరహా రాజకీయాలను ప్రారంభించినట్లే కనపడుతుంది. ఫుల్లు ఎఫెన్స్ లో కనపడుతున్నారు. నిన్నటి వరకూ తన పని ఏదో తాను చూసుకుంటూ పవన్ కళ్యాణ్ పెద్దగా బయటకు కనిపించలేదు. ఆయన తనకు కేటాయించిన శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలను ఆయన పూర్తిగా అధ్యయనం చేశారు. అధికారులతో సమీక్షలు, ఉత్తర్వులకే పరిమితమైన పవన్ కళ్యాణ్ నేడు గ్రౌండ్ లోకి ఎంటర్ అయ్యారు. వచ్చీ రావడంతోనే ఇటు కూటమి ప్రభుత్వంపైనా, అటు విపక్షంపైనా విరుచుకుపడుతూ వెళ్లడం దేనికి సంకేతం అన్న చర్చ జరుగుతుంది. ఏడాది క్రితం వరకూ పవన్ కళ్యాణ్ ను ఎవరూ పెద్దగా కేర్ చేసే వారు కాదు. వైసీపీ అప్పట్లో అధికారంలో ఉన్నప్పుడు పవన్ పై ఘటు విమర్శలు చేసేది. వ్యక్తిగత విమర్శలకు కూడా దిగేది. కానీ పవన్ నుంచి మౌనమే సమాధానమయ్యేది. ఇటు టీడీపీ నుంచి కూడా కొందరు నేతలు అడిగిన సీట్లు ఎందుకిస్తాం? బలహీనమైన పార్టీకి అన్ని స్థానాలు అవసరమా? అని వెటకారం చేసిన వాళ్లు కూడా లేకపోలేదు. అన్నింటినీ సహించిన, ఓర్పు వహించిన పవన్ కళ్యాణ్ సమయం కోసం వేచిచూశారు. అదే టీడీపీకి తన అవసరమేంటో చెప్పకనే తెలియజెప్పారు. రాజమండ్రి జైలు ఆవరణ బయట నుంచే పొత్తు ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ను తక్కువగా చూసిన పార్టీలు కూడా ఆయనను పొలిటికల్ గాడ్ చూడటం ప్రారంభమయింది. 2019 ఎన్నికల్లో ఒక్క సీటుతో సరిపెట్టుకుని, రెండు స్థానాలలో పోటీ చేసి ఓడిపోయిన పవన్ కళ్యాణ్ అదే 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మొత్తం మార్చేశారు. 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. దీంతో పవన్ ఇమేజ్ అమాంతం పెరిగిపోయింది. పవన్ లేనిదే గెలుపు లేదన్నది మొన్నటి ఎన్నికల్లో స్పష్టంగా తెలిసింది. దీంతో పవన్ కళ్యాణ్ తోడు ఉంటే చాలు అన్న సీన్ ను రాజకీయాల్లో క్రియేట్ చేయగలిగారు. దీంతో పవన్ కు పాలిటిక్స్ లో ప్రాధాన్యత పెరిగింది. ఇక పిఠాపురం నియోజకవర్గం పర్యటన తర్వా పల్నాడు ప్రాంతానికి పవన్ కళ్యాణ్ చేరుకున్నారు. అక్కడ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సంబంధించిన సరస్వతీ పవర్ భూములను సందర్శించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అన్యాక్రాంతమైన భూముల విషయాలను పవన్ ప్రస్తావించారు. పేదల భూములను జగన్ బలవంతంగా సొంతం చేసుకున్నారంటూ మండిపడ్డారు. జగన్ సీఎం అయిన తర్వాత ఈ కంపెనీకి భూముల లీజును యాభై ఏళ్ల పాటు పొడిగించుకున్నారన్నారు. కోడెల శివప్రసాద్ ను ఫర్నిచర్ కోసం వేధించి నాటి ప్రభుత్వం చంపేసిందంటూ పల్నాడు పర్యటనలో వ్యాఖ్యానించారు. భూములు లాక్కున్న వారికి సరస్వతీ పవర్స్ లో ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనంటూ రైతుల వద్ద ఆయన డిమాండ్ చేశారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఉన్న పవన్ కళ్యాణ్ ఇలా ఆవేశంగా మాట్లాడటం.. తన, తరతమ బేధల్లేకుండా మాట్లాడుతుండటం రాజకీయంగా చర్చకు దారితీసింది. అసలు పవన్ కళ్యాణ్ మనస్సులో ఏముందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. ఢిల్లీ నుంచి ఏదైనా సిగ్నల్స్ అందాయా? అన్న చర్చకూడా ఏపీ పాలిటిక్స్ లో జరుగుతుంది. పవన్ కళ్యాణ్ ఇన్నాళ్లు మౌనంగా ఉండి, చంద్రబాబు నాయుడుపై ప్రశంసలు కురిపించి కొంచెం ఇమేజ్ తగ్గడంతో తిరిగి దానిని పొందేందుకు ప్రయత్నిస్తున్నారా? అన్న అనుమానం కూడా లేకపోలేదు. పవన్ కళ్యాణ్ కు కోపమొచ్చినా, ఒక మాట అనినా ఆయనను బుజ్జగించేందుకే అధికార పార్టీ తంటాలు పడుతుంది. ఆయన ఆవేశంతో అన్న మాటలుగా భావించినప్పటికీ, ఆయనను సర్దుబాటు చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు చేస్తుంది. అందుకే నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు సయితం పవన్ కు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. పవన్ వ్యాఖ్యలను పెద్దగా సీరియస్ గా తీసుకోకుండా ఆయనను పిలిపించుకుని వివరణ ఇస్తున్నారంటే పవన్ కు ఏ రేంజ్ లో ప్రాముఖ్యత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. 2029 ఎన్నికల్లో తిరిగి కలసి పోటీ చేయాలన్న ఉద్దేశ్యం బలంగా ఉండటంతోనే పవన్ కు అంత ప్రాధాన్యత దక్కుతుంది. ఆయన వెనక ఉన్న ఫ్యాన్స్, కాపు సామాజికవర్గం బలం ఆయనకు మరింతగా బలవంతుడిని చేస్తుందనే చెప్పాలి.

# బూమ్ రాంగ్ అవుతున్న నిర్ణయాలు

విజయవాడ, నవంబర్ 11, పెన్ పవర్: వైసీపీ అధినేత వైఎస్ జగన్ లో ఓటమి తర్వాత కూడా మార్పు కనిపించడం లేదు. జగన్ నేతలను కలుపుకుని వెళ్లడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారో ఓటమి తర్వాత కూడా అలాగే ఉన్నారు. జగన్ ఎక్కువ సమయం ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతున్నారు. ఆయన ఏదీ నేతలతో పార్టీ విషయాలను ముందుగా పంచుకునే ఉద్దేశ్యం లేనట్లే కనిపిస్తుంది. అసలు వైసీపీకి ఒక పార్టీ కార్యవర్గం ఉందా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. ఏ పార్టీలోనైనా నాయకుడు పార్టీ నేతలతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. ప్రాంతీయ పార్టీల్లోనూ పొలిట్ బ్యూరోలు వంటివి ఉంటాయి. జగన్ అనుకున్నది అనుకున్నట్లే జరగాల్సింది. జగన్ రెండు విషయాలను ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయాలను అమలు పర్చి మరొకసారి తాను ఇంతేనని నిరూపించుకున్నారు. పార్టీలో ఇది చర్చనీయాంశంగా మారింది. తలపండిన సీనియర్ నేతలు ఎందరో వైసీపీలో ఉన్నారు. రాజకీయాల్లో డక్కామొక్కీలు తిన్న నేతలు కూడా ఉన్నారు. వారందరినీ సంప్రదించి నిర్ణయాలు తీసుకునే సంప్రదాయం మాత్రం ఫ్యాన్ పార్టీలో లేదు. అదే అనేక మంది నేతలకు రాజకీయంగా ఇబ్బందిగా మారింది. పార్టీలో ఉండకపోవడానికి కూడా అదే ప్రధాన కారణంగా చూపుతున్నారు. ఏకపక్ష ధోరణితో వ్యవహరించడం జగన్ ఇంకా మానుకోవడం లేదు. జగన్ తీసుకున్న రెండు నిర్ణయాలు ఆయనలోని ఏకపక్ష వ్యవహారశైలికి అద్దం పట్టాయి. 1. ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుంచి తప్పుకోవడం. 2. అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించడం. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ బహిష్కరించింది. ఎందుకు బహిష్కరించిందంటే తమ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసిందని చెప్పి తప్పుకుంది. కానీ గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన తర్వాతనే టీడీపీకి ఊపిరి వచ్చిందన్న విషయాన్ని వైసీ?పీ అధినేత మర్చిపోయినట్లున్నారు. ఎన్నికకు జగన్ సిద్ధంగా లేరన్న సంకేతాలు ఈ నిర్ణయంతో ఇచ్చినట్లయింది. అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాజయం ఎదుర్కొంది వైసిపి. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం లేదు. ఇంకా జగన్ తప్పుడు అడుగులు వేస్తూనే ఉన్నారు. తాజాగా అటువంటి రెండు నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంత క్లిష్ట పరిస్థితులను ఆ పార్టీ ఎదుర్కొంటోంది. 2014లో అధికారంలోకి రాకపోయినా బలమైన పార్టీగా పునాదులు వేసుకుంది వైసిపి. ఆ పార్టీ నుంచి 23 మంది టిడిపిలోకి ఫిరాయించినా లెక్క చేయలేదు. వెన్ను చూపలేదు. అదే దూకుడుతో ముందుకు సాగింది. అధికార పక్షం పై ఫైట్ చేసింది. అంతులేని విశ్వాసంతో 2019 ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసి అధికారాన్ని అందుకుంది. కానీ 2024 ఎన్నికల్లో అధికారాన్ని పదిల పరుచుకోవాలని చూసింది. కానీ నిరాశ ఎదురయింది. దారుణ ఓటమిని మూటగట్టుకుంది. అయితే గత అనుభవాల దృష్ట్యా పోరాట బాట పట్టాల్సిన జగన్.. తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు. రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించారు జగన్. అంతటితో ఆగకుండా శాసనసభ సమావేశాలకు హాజరు కాకూడదని నిర్ణయం తీసుకున్నారు. దీనిపై పార్టీ శ్రేణుల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని ఆందోళన చెందుతున్నాయి. అధినేత తీరు మారకపోతే కష్టమని పెదవి విరుస్తున్నాయ ఇక మరో నిర్ణయం అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండటం. పదకొండు మంది సభ్యులున్నప్పటికీ వారితో మాట్లాడి, చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 2024 శాసనసభ ఎన్నికల్లో పదకొండు మంది మాత్రమే గెలిచారు. అయినా
గెలిచిన వారి అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది. వారితో ఏమాత్రం సంప్రదించకుండా ఒక ప్రెస్ మీట్ పెట్టి తాము అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నామని ప్రకటించడం పార్టీలో చర్చనీయాంశమైంది. జగన్ ఎస్కేప్ అవుతున్నారని.. శాసనసభలో గత అనుభవాల దృష్ట్యా తనకు అవమానాలు ఎదురవుతాయని భావిస్తున్నారని.. అందుకే బహిష్కరిస్తున్నారని అధికార పార్టీ అనుకూల మీడియా ప్రచారం చేస్తోంది. ప్రజల్లోకి సైతం అది బలంగా వెళ్తోంది. వైసీపీ శ్రేణుల్లో ఆందోళనకు అదే కారణం అవుతోంది. అధినేత తీరుపై సొంత పార్టీలోనే ఆగ్రహం వ్యక్తం అవుతోంది. సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యేలలో కూడా ఈ నిర్ణయం కొంత అసంతృప్తికి దారి తీసేలా ఉంది. కానీ జగన్ మాత్రం అధికారంలో ఉన్న తరహాలోనే వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఏడాది తర్వాత మళ్లీ సాగర్ పై ఘర్షణ




గుంటూరు, నవంబర్ 11, పెన్ పవర్: ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి నాగార్జున సాగర్ వివాదం నెలకొంది. తెలంగాణ అధికారులు కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదు చేసేందుకు ప్రయత్నించగా, ఏపీ అధికారుల వారిని అడ్డుకున్నారు. దీంతో మరోసారి సాగర్ వివాదం తెరపైకి వచ్చింది. గతేడాది సరిగ్గా నవంబర్ లోనే సాగర్ పై ఘర్షణ తలెత్తింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య మరోసారి 'నాగార్జున సాగర్ వివాదం' రాజుకుంది. గత ఏడాది సరిగ్గా నవంబర్ లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున నాగార్జున సాగర్ వద్ద యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. మళ్లీ నవంబర్ లోనే సాగర్ వివాదం తెరపైకి వచ్చింది. ఈసారి కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదు వివాదానికి దారితీసింది. వాటర్ రీడింగ్ తీసేందుకు తెలంగాణ అధికారులు ప్రయత్నించారు. వీరిని ఏపీ ఇరిగేషన్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు యాజమాన్యానికి తెలంగాణ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వివాదంపై కేఆర్ఎంబీ ఇరు రాష్ట్రాల అధికారులకు సర్ది చెప్పింది. ప్రతిరోజు తెలంగాణ డ్యామ్ సిబ్బంది సాగర్ రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ ను నోట్ చేసుకుంటారని తెలుస్తోంది. శనివారం కూడా తెలంగాణ అధికారులు యథావిధిగా రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం వెళ్లగా...తెలంగాణ సిబ్బందిని ఏపీ డ్యామ్ సిబ్బంది అడ్డుకోవడంతో జల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. గతేడాది నవంబర్ 28న నాగార్జున సాగర్ కుడికాల్వ నుంచి నీటిని విడుదల చేయడానికి ఏపీ ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రయత్నించారు. దీంతో ఏపీ, తెలంగాణ మధ్య తీవ్ర ఘర్షణ నెలకొంది. సాగర్ పదమూడు గేట్ల నుంచి ఏపీ ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేసేందుకు ప్రయత్నించారు. నీటి విడుదలను అడ్డుకునేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నించగా... ఏపీ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వీరి మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తింది. డ్యామ్ కు ఇరువైపులా ముళ్ల కంచెలు వేసి...కొన్ని రోజులు ఎవరినీ అనుమతించలేదు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర జలశక్తి సంఘం, కేఆర్ఎంబీ అధికారులు రంగంలో దిగి పరిస్థితిని చక్కదిద్దారు. సరిగ్గా ఎన్నికల పోలింగ్ రోజున ఈ వివాదం నెలకొనడంపై అప్పట్లో అనుమానాలు తలెత్తాయి. అప్పట్లో ఏపీలో వైసీపీ, తెలంగాణ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నాయి. ఇరు ప్రభుత్వాలు స్నేహపూర్వకంగా ఉన్నా జల వివాదాలు పరిష్కారం కాలేదు. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో... కృష్ణా, గోదావరి నదీ బోర్డులు ఏర్పాటు అయ్యాయి. అప్పట్లో శ్రీశైలం జలాశయాన్ని ఆంధ్రప్రదేశ్ కు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ తెలంగాణకు కేంద్ర జల సంఘం కేటాయించింది. అయితే ఈ నిర్ణయం సరిగ్గా అమలు కాలేదు. శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ విద్యుత్తు కేంద్రాన్ని తెలంగాణ నిర్వహిస్తుంది. అటుగా ఏపీ అధికారులను అనుమతించడంలేదు. అలాగే నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 26 గేట్లకు 1-13 గేట్లు తెలంగాణ, 14-26 గేట్లను ఏపీ నిర్వహిస్తుంది. కుడి కాల్వ నుంచి ఏపీకి నీళ్లను తెలంగాణ అధికారులే విడుదల చేస్తున్నారు. అయితే నీళ్ల విడుదల తరచూ రెండు రాష్ట్రాల మధ్య సమస్యగా మారింది. నీటి విడుదలకు కృష్ణా బోర్డు ఆదేశాలు ఇచ్చినా తెలంగాణ అధికారులు నీళ్లు విడుదల చేయని సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి జలాశయాలను బోర్డుల పరిధిలోకి తీసుకురావాలని ఏపీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. దశాబ్దాలా తరబడి సాగర్ డ్యామ్ వివాదం నడుస్తోంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం తెలంగాణకు కేటాయించిన వాటా ప్రకాటం నీటిని వినియోగించుకోవడంలో తమను అన్యాయం జరుగుతోందని తెలంగాణ వాదన. ఏపీకి కేటాయించిన వాటాతో పాటు అదనంగా నీటిని తరలించుకుపోతుందని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఉమ్మడి నల్గొండ సహా హైదరాబాద్ తాగునీటికి సాగర్ డ్యామ్ కీలకం. అత్యవసర సమయంలో సాగర్ టెయిల్ పాండ్ బ్యాక్ వాటర్ నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా తెలంగాణ విద్యుత్ ఉత్తత్తి చేస్తుంది. అయితే పలుమార్పు టెయిల్ పాండ్ కుడివైపు నీటిని ఏపీ ఖాళీ చేసిందనే విమర్శలు ఉన్నాయి. కృష్ణా నదీ జల వివాదాలపై 1969లో కేంద్రం బచావత్ ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేసింది. ఈ ట్రిబ్యునల్ 1976 మే నెలలో తుది తీర్పు ఇచ్చింది. కృష్ణా నది బేసిన్ లో 811 టీఎంసీల నీటిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించారు. ఉమ్మడి ఏపీలో రాజారావు కమిటీ సిఫార్సుల మేరకు ఏపీ, తెలంగాణకు వేర్వేరుగా నీటి కేటాయింపుల ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మేరకు తెలంగాణకు 293.96 టీఎంసీలు, ఏపీకి 512.04 టీఎంసీలు కేటాయించారు. ఏపీ, తెలంగాణ విభజన అనంతరం కూడా నీటి కేటాయింపులు ఈ ఒప్పందం ప్రకారమే జరుగుతున్నాయి. దీనిపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. నీటి కేటాయింపులో తమకు అన్యాయం జరుగుతోందని వాదన వినిపిస్తుంది. నీటి కేటాయింపుల క్యాచ్ మెంట్ ఏరియా, కరవు ప్రాంతాలు, బేసిన్ జనాభా, సాగు విస్తీర్ణం ప్రకారం జరగాలని తెలంగాణ కోరుతుంది. బచావత్ ట్రిబ్యునల్ నికర జలాల ఆధారంగా అప్పట్లో కేటాయింపు చేసిందని ఆరోపిస్తుంది. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులపై సమీక్షించాలని కోరుతుంది

## ఏపీలో రైస్ ఏటీఎంలు




కాకినాడ, నవంబర్ 11, పెన్ పవర్: సాంకేతికతను మరింతగా వినియోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రైస్ ఏటీఎంలు ఏర్పాటు చేయాలని చూస్తోంది. ఉత్తర్ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో విజయవంతంగా అమలు అవుతున్న రైస్ ఏటీఎంల విధానం ఇక్కడకూడా అమలు చేయాలని చూస్తోంది. రైస్ ఏటీఎంలు ఏర్పాటు ద్వారా ఎప్పుడు కావాలంటే అప్పుడు రైస్ తీసుకునే వీలు కలుగుతుంది. అంతే కాకుండా రేషన్ దుకాణాల్లో క్యూలైన్లు లేకుండా కూడా చూడొచ్చు. ముఖ్యంగా సమయం ఆదా అవుతుంది. పనికి వెళ్లే వాళ్లు తమ పనులు మానుకొని రేషన్ షాపుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోతుంది. అన్నింటి కంటే ముఖ్యంగా అక్రమాలకు చెక్ పెట్టే వీలు ఉంటుంది. ఈ రైస్ ఏటీఎంలకు అనుగుణంగా ఉండేలా రేషన్ కార్డులు డిజైన్ చేస్తున్నారు. గతంలో జగన్ చిత్రాలతో రేషన్ కార్డులు గత ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పుడు వాటి స్థానంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. ఇందులో సాంకేతికత యాడ్ చేయనున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ప్రభుత్వం వెల్లడించనుంది. వచ్చే కార్డుల్లో క్యూఆర్ కోడ్తో పాటు ఆ ఫ్యామిలీ మెంబర్స్ చిత్రాలు ఉంటాయి. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చు. ఇప్పుడు రైస్ ఎంటీఎంలు ఏర్పాటు చేస్తున్నందున వాటిలో కూడా ఉపయోగపడేలా కార్డులు డిజైన్ చేస్తున్నారు. ఇప్పుడు ఉన్న కార్డుల స్థానంలో కొత్త కార్డులు ఇవ్వడమే కాకుండా అవసరమైన వారికి కూడా కార్డులు జారీ చేస్తారు. ఇప్పటి వరకు ఆరు నెలకోసారి కార్డులు ఇచ్చే పద్ధతి ఉండేది. సాంకేతికత అప్డేట్ అయినందుకున పెళ్లైన జంటలకు, లేదా తల్లిదండ్రుల నుంచి వేరు పడి కార్డు కావాల్సిన వారికి రోజుల వ్యవధిలోనే కార్డులు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

**రేషన్ కార్డ్ కోసం హెల్ప్లైన్ నంబర్ ఉందా?**

ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డ్పై సందేహాలు, ఫిర్యాదులు, ఫీడ్బ్యాక్ కోసం 040-23494808కి కాల్ చేయవచ్చు. జూటబ-జీజూఏనితిఇ.తినికి ఇమెయిల్ పంపవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయడానికి అవసరమైన పత్రాలు ఏమిటి?
మీ గుర్తింపు, చిరునామా, ఆదాయానికి సంబంధించిన పత్రాలు అవసరం.

ఆంధ్రప్రదేశ్లో రేషన్ కార్డుకు అర్హత ఏమిటి
దరఖాస్తుదారులు తప్పనిసరిగా ఈ కింది విధంగా ఆదాయం ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో నెలకు 10,000, అర్బన్లో నెలకు 12,000కు మించి సంపాదించే వాళ్లు రేషన్ కార్డుకు అర్హులు కారు.

ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డ్ అప్లైచేసిన తర్వాత స్టాటస్ ఎక్కడ చూసుకోవాలి.?
మీ ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డ్ అప్లై చేసిన తర్వాత స్టేటస్ తెలుసుకోవడానికి అధికారిక వెబ్సైట్ ఫ్రబిబిజూబ://లిలిలి.బజూజీనిటజీనిజీ.జీజూ.ణనీల.తిని ని సందర్శించవచ్చు.

రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత వచ్చేందుకు ఎంత టైం పడుతుంది?
ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన తర్వాత దాన్ని పొందేందుకు 15 రోజుల కంటే ఎక్కువ సమయం పట్టదు.

రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు దరఖాస్తు రుసుము ఏదైనా ఉందా?
లేదు, ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసేటప్పుడు మీరు ఎటువంటి దరఖాస్తు రుసుమును చెల్లించాల్సిన అవసరం లేదు.

రేషన్ కార్డులో సభ్యుల పేర్లను జోడించవచ్చా లేదా తొలగించవచ్చా?
అవును, ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు జోడించవచ్చు లేదా తొలగించవచ్చు. మీరు దీన్ని వ్యక్తిగతంగా లేదా ఆన్లైన్లో చేయవచ్చు.

బియ్యం కార్డు, ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు ఒకటేనా?
లేదు, అవి ఒకేలా ఉండవు. ఆంధ్రప్రదేశ్లో రేషన్ కార్డుల స్థానంలో బియ్యం కార్డులు వస్తున్నాయి.

నా రేషన్ కార్డుకు నా ఆధార్ను లింక్ చేయవచ్చా
అవును, మీరు మీ రేషన్ కార్డుకు మీ ఆధార్ను లింక్ చేయవచ్చు.

పెళ్లయిన జంటలు ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయవచ్చా? (ంఖ ఖీజీబితిసీని అజీతీట ంజూజూశ్రీఎ హానిశ్రీతినివ)
అవును, భార్యాభర్తలలో ఒకరు రాష్ట్ర నివాసంగా ఉంటే వివాహిత జంటలు దరఖాస్తు చేసుకోవచ్చు.

# కుప్పం, హిందూపురం మున్సిపాల్టీలపై తమ్ముళ్ల గురి

అనంతపురం, తిరుపతి, నవంబర్ 11, పెన్ పవర్: రాయలసీమ జిల్లాల్లోని అన్ని మున్సిపాలిటీల్లో టీడీపీ జెండా రెపరెపలాడ్సిందేనంటూ తెలుగు తమ్ముళ్లు పావులు కదుపుతున్నారు. ముందుగా బావబామ్మర్దులు తమ నియోజకవర్గాల్లో అంతా సెట్ చేసి పెట్టారు. ఏ టైమ్లోనైనా పీఠం తమ వశం చేసుకునే అవకాశం ఉంది. సీఎం చంద్రబాబు సెగ్మెంట్లోని కుప్పం మున్సిపాలిటీలో పాలిటిక్స్ హాట్ హాట్గా మారాయి. ఛైర్మన్ పీఠం కోసం టీడీపీ..తమ సీటును నిలబెట్టుకునేందుకు వైసీపీకి ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులు ఉన్నాయి. 19 చోట్ల వైసీపీ, ఆరుచోట్ల టీడీపీ కౌన్సిలర్లు గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కుప్పంలో పొలిటికల్ సిచ్యువేషన్స్ మారిపోయాయి. నలుగురు మున్సిపల్ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. అందులో నుంచి మరో కౌన్సిలర్ తిరిగి వైసీపీకి లోకి వెళ్లారు. లేటెస్ట్గా కుప్పం మున్సిపల్ ఛైర్మన్ సుధీర్ అన్ని పదవులకు రాజీనామా చేసి టీడీపీ కండువా కప్పుకున్నారు. అయితే సుధీర్కు సంబంధించి మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామానే పరిగణలోకి తీసుకున్నారు. కౌన్సిలర్ పదవికి రాజీనామాను మున్సిపల్ కమిషనర్ కన్సడర్ చేయలేదు. అయితే సుధీర్తో రాజీనామా చేయించి..గతంలో టీడీపీ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా ఉన్న నేత భార్యకు అవకాశం కల్పించాలని టీడీపీ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కుప్పం మున్సిపాలిటీలో టీడీపీకి 11, వైసీపీకి 14మంది సభ్యుల మద్దతు ఉంది. అయితే తమ సభ్యులు చేజారిపోకుండా ఎమ్మెల్సీ భరత్, ఎంపీ మిథున్రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక హిందూపురంలో బాలయ్య ప్లాన్ వర్కౌట్ అయింది. హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో మ్యాజిక్ ఫిగర్ దాటింది టీడీపీ. క్యాంపులో 22 మంది టీడీపీ కౌన్సిలర్లు, చైర్మన్ ఎన్నిక రోజున హైదరాబాద్ నుంచి నేరుగా హిందూపురానికి రానున్నారు. హిందూపురంలో మొత్తం 38 వార్డులు ఉండగా 22 మంది కౌన్సిలర్ల మద్దతు టీడీపీకి ఉంది. ఇప్పటికే హిందూపురంలో వైసీపీ మున్సిపల్ ఛైర్మన్గా ఉన్న ఇంద్రజ రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు. 22 మంది కౌన్సిలర్లు రెండు రోజుల క్రితం క్యాంప్కు వెళ్లారు. కొత్త మున్సిపల్ చైర్మన్ ఎన్నిక రోజున నేరుగా హైదరాబాద్ నుంచి హిందూపురంకు వచ్చి సంఖ్యాబలం నిరూపించుకుంటామని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. హిందూపురం మున్సిపాలిటీలో మొత్తం 38 మంది కౌన్సిలర్లు ఉండగా 30మంది వైసీపీ కౌన్సిలర్లు గెలుపొందారు. ఆరుగురు టీడీపీ తరపున గెలిచారు. ఒకరు బీజేపీ, మరొకరు ఎంఐఎం నుంచి గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు టీడీపీ సంఖ్యాబలం 6 ఉండగా వైసీపీ మున్సిపల్ చైర్మన్ ఇంద్రజతో పాటు మరో 9 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. దీంతో ఎంపీ, ఎమ్మెల్యే ఓటుతో కలిపి టీడీపీ సంఖ్యాబలం 22కు చేరింది. ఈ క్రమంలోనే నలుగురు కౌన్సిలర్లు తిరిగి వైసీపీలో చేరి తమకే ఛైర్మన్ పీఠం ఇవ్వాలని వైసీపీ అధిష్టానం ముందు డిమాండ్లు పెట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ అధిష్టానం పెద్దలు మున్సిపాలిటీని చేజిక్కించుకోవడానికి ఆసక్తి చూపలేదు. వైసీపీ అధిష్టానం సీరియస్గా తీసుకోకపోవడం, నెంబర్ గేమ్ ఆసక్తికరంగా మారింది. పార్టీ పవర్లో లేకపోవడంతో మరికొందరు వైసీపీ కౌన్సిలర్లు తమ రాజకీయ భవిష్యత్తు కోసం టీడీపీలో చేరిపోయారు. ప్రస్తుతం 22 మంది మద్దతుతో మున్సిపల్ చైర్మన్ పీఠం టీడీపీ కైవసం చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అటు కుప్పం..ఇటు హిందూపురం రెండు మున్సిపాలిటీల్లో పాగా వేసే ప్లాన్ చేస్తుంది టీడీపీ. రాయలసీమ జిల్లాల్లోని మున్సిపాలిటీలను కైవలం చేసుకుని..వైసీపీ షాక్ ఇచ్చేందుకు వర్కౌట్ చేస్తోంది. అందులో భాగంగా ముందు హిందూపురం..తర్వాత కుప్పం..ఆ తర్వాత మిగతా మున్సిపాలిటీల్లో పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

# గంభీర్ ను మీడియా ముందుకు పంపించకపోవడమే మంచిది

**బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా బయల్దేరిన టీమిండియా**

**మీడియాతో మాట్లాడిన గంభీర్**

**గంభీర్ మీడియాతో మాట్లాడిన తీరును తప్పుబట్టిన మంజ్రేకర్**

**గంభీర్ తెరవెనుక ఉండడమే మేలని వ్యాఖ్యలు**





**హైదరాబాద్ పెన్ పవర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా వెళ్లేముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మీడియా సమావేశంపై మాజీ ఆటగాడు సంజయ్ మంజ్రేకర్ విమర్శనాస్త్రాలు సంధించాడు. ఇలాంటి మీడియా సమావేశాలకు గంభీర్ ను పంపవద్దని బీసీసీఐకి సూచించాడు. గంభీర్ మీడియా ముందుకు రావడం కంటే, తెరవెనుక ఉంటూ జట్టు కోచింగ్ పనులు చూసుకోవడమే మంచిదని హితవు పలికాడు. "గంభీర్ మీడియాతో మాట్లాడుతుండగా ఇప్పుడే చూశాను. అతడిని మీడియా ముందుకు పంపకుండా ఉంటేనే బాగుంటుంది. మీడియాతో ఎలా వ్యవహరించాలో గంభీర్ కు తెలియదు. మీడియాతో ఏం మాట్లాడాలో అంతకన్నా తెలియదు. మీడియాతో మాట్లాడే విషయంలో అతడి కంటే రోహిత్ శర్మ, అజిత్ అగార్కర్ ఎంతో బెటర్" అని మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు.

భారత జట్టు ఆసీస్ పర్యటనకు బయల్దేరేముందు గంభీర్ మీడియాతో మాట్లాడాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల ఫామ్ పై ఆసీస్ దిగ్గజం రికీ పాంటింగ్ చేసిన వ్యాఖ్యలను గంభీర్ ఖండించాడు. భారత క్రికెట్ తో పాంటింగ్ కు ఏంటి సంబంధం? పాంటింగ్ ఆస్ట్రేలియా క్రికెట్ గురించి మాట్లాడితే బాగుంటుంది అని వ్యాఖ్యానించాడు.

కోహ్లీ, రోహిత్ ల ఫామ్ పై తానేమీ ఆందోళన చెందడంలేదని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ నేపథ్యంలోనే సంజయ్ మంజ్రేకర్ విమర్శనాత్మకంగా స్పందించాడు.

# బట్లర్ 115 మీటర్ల సిక్సర్.. కొడితే బంతి కూడా కనబడలేదు





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ సరైన సమయంలో ఫామ్ లోకి వచ్చాడు. గత కొద్దికాలంగా ఫామ్ లేక ఇబ్బందిపడుతున్న ఈ ఇంగ్లాండ్ ఓపెనర్ మళ్ళీ తన పునర్వైభవాన్ని ప్రదర్శించాడు. సోమవారం (నవంబర్ 11) వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 45 బంతుల్లో 83 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 8 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. బట్లర్ సూపర్ ఇన్నింగ్స్ పక్కన పెడితే ఈ మ్యాచ్ లో అతను కొట్టిన ఒక సిక్సర్ ఏకంగా 115 మీటర్ల దూరం వెళ్ళింది.

ఇన్నింగ్స్ 9 ఓవర్ మూడో బంతిని విండీస్ స్పిన్నర్ మోటీ లెంగ్త్ బాల్ విసిరాడు. ఈ బంతిని బట్లర్ ఫ్రంట్ కు వచ్చి లాంగాన్ దిశగా బలంగా బాదాడు. దీంతో బంతి నేరుగా స్టేడియం రూఫ్ మీద పడి బయట పడింది. 115 మీటర్ల దూరంలో పడిన ఈ బంతి.. కనిపించకుండా పోయింది. దీంతో అంపైర్లు కొత్త బంతిని తీసుకొచ్చారు. ఈ సిక్సర్ మ్యాచ్ మొత్తానికే హైలెట్ గా నిలిచింది. ఐపీఎల్ కు ముందు బట్లర్ ఇలాంటి ఇన్నింగ్స్ ఆడడంతో అతన్ని అన్ని ఫ్రాంచైజీలు టార్గెట్ చేసే అవకాశం కనిపిస్తుంది. 2025 ఐపీఎల్ సీజన్ కోసం రాజస్థాన్ రాయల్స్ ఈ ఇంగ్లీష్ కెప్టెన్ ను రిటైన్ చేసుకొని సంగతి తెలిసిందే.ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 158 పరుగులు మాత్రమే చేయగలిగింది. కెప్టెన్ పావెల్ 43 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. 159 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ 14.5 ఓవర్లలోనే ఛేజ్ చేసింది. బట్లర్ 45 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 83 పరుగులు చేశాడు. లియామ్ లివింగ్‌స్టోన్ 11 బంతుల్లోనే 23 పరుగులు చేసి వేగంగా బ్యాటింగ్ చేశాడు. ఈ విజయంతో ఇంగ్లాండ్ 5 టీ20ల సిరీస్ లో 2-0 ఆధిక్యంలో నిలిచింది.

# ధోనీ ఆల్‌టైం రికార్డ్ బ్రేక్ చేసిన న్యూజిలాండ్ క్రికెటర్





**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంకపై జరిగిన రెండో టీ20లో న్యూజిలాండ్ వికెట్ కీపర్ మిచ్ హే ఆల్ టైం రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. రంగి దంబుల్లా అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ఐదు 5 క్యాచ్ లతో పాటు ఒక స్టంపింగ్ చేసి ఆరుగురు ఆటగాళ్లను ఔట్ చేయడంలో భాగస్వామ్యం పంచుకున్నాడు. దీంతో టీ20 క్రికెట్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్ లో ఎక్కువ మందిని ఔట్ చేసిన వికెట్ కీపర్ గా ఆల్ టైం రికార్డ్ సృష్టించాడు.ఈ మ్యాచ్ లో మిచ్ హే కుశాల్ పెరీరా, అసలంక, రాజపక్స, వెల్లలాగే, తీక్షణ క్యాచ్ లను అందుకున్నాడు. పతిరాణాను స్టంపింగ్ చేశాడు. ఇప్పటివరకు ఈ రికార్డ్ భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉంది. అతను 2018 లో బ్రిస్టల్ లో జరిగిన టీ20 మ్యాచ్ లో ఇంగ్లాండ్ పై 5 క్యాచ్ లను అందుకున్నాడు. ధోనీతో పాటు మహ్మద్ షాజాద్,ఇర్ఫాన్ కరీం,కిప్లిన్ డోరిగా సంయుక్తంగా 5 గురు ఆటగాళ్లను ఔట్ లలో ఔట్ చేసిన వికెట్ కీపర్లుగా రెండో స్థానంలో నిలిచారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 19.3 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌట్ అయింది. హసరంగా 4 వికెట్లు తీసి సత్తా చాటగా.. ఫాస్ట్ బౌలర్ పతిరానా 3 వికెట్లతో నిప్పులు చెరిగాడు. లక్ష్య ఛేదనలో శ్రీలంక 103 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో 5 పరుగుల తేడాతో న్యూజిలాండ్ గెలిచి రెండు టీ20 మ్యాచ్ ల సిరీస్ ను 1-1 తో సమం చేసింది.



కృతి సనన్ వార్డ్‌రోబ్ అప్రయత్నంగా ఫ్యాషన్ ఎంపికలతో నిండి ఉంది

# వైల్డ్ లైఫ్ సఫారీలో సమ్యుక్త.. సింప్లిసిటీలో అందాల రాణి!

**హైదరాబాద్ పెన్ పవర్:** సౌత్ సినిమా పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న అందాల తార సమ్యుక్త మీనన్, ప్రస్తుతం వైల్డ్ లైఫ్ సఫారీలో విహరిస్తూ తీసుకున్న కొన్ని ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. "%×త్శీ ౯ష్ట్రవ ఔఱశ్రీ౨%" అంటూ యాలా నేషనల్ పార్క్ నుండి ఈ ఫోటోలను పోస్ట్ చేయడం ద్వారా, ఆమె ప్రకృతి ప్రేమను వ్యక్తపరిచింది. పచ్చని చెట్లు, నీటితో నిండిన సరస్సు, మరియు వైల్డ్ లైఫ్ సౌందర్యాలను ఆస్వాదిస్తూ ఆమె తన ప్రయాణాన్ని ఫ్యాన్స్‌తో పంచుకున్నారు.ఈ ఫోటోల్లో ఆమె నేచురల్ లుక్‌తో, సింపుల్ మేకప్‌లో ఎంతో అందంగా కనిపిస్తోంది. సమ్యుక్త మీనన్ కెరీర్ గురించి మాట్లాడుకుంటే, ఆమె అతి తక్కువ కాలంలోనే సౌత్ ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆమె నటనలో వైవిధ్యాన్ని చూపుతూ, ప్రతి పాత్రలో ప్రత్యేకతను చూపిస్తూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించేందుకు సిద్ధమైంది.హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రంలో సమ్యుక్త ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ ప్రాజెక్ట్ 2024 వేసవిలో విడుదల కానుంది. ఇక గ్లామర్ పాత్రల్లో మాత్రమే కాకుండా, నటనకు ఆస్కారం ఉన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నంలో ఉంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తున్న చిత్రంలో కూడా ఆమెకు మంచి పాత్ర లభించింది.అదేవిధంగా, లారెన్స్‌తో చేస్తున్న మరొక చిత్రంలో కూడా సమ్యుక్త అద్భుతమైన పాత్రలో కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోనూ సమ్యుక్త గ్లామర్ మరియు నటనా ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఖాయం అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. తన వైల్డ్ లైఫ్ సఫారీ అనుభవాలను పంచుకుంటూ ఇన్‌స్టాలో చేసిన ఈ పోస్ట్‌లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలు చూసిన అభిమానులు ఆమె సింప్లిసిటీకి, ప్రకృతి ప్రేమకు ఫిదా అవుతున్నారు. ప్రతి ఫోటోలో ఆమె చిరునవ్వుతో ప్రకృతిలో నిండుగా మమేకం అవుతూ కనిపిస్తోంది.





ఎరుపు రంగులో నేహా శెట్టి యొక్క ఫ్యాషన్ ప్రకటన

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com